

## నేడు లోక్‌సభ ముందుకు
# జమిలి బిల్లు

**సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం**

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్16 : దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు 2వ పేజీలో...



## రాష్ట్రంపై చలిపంజా..
## భారీగా పడిపోయిన
# ఉష్ణోగ్రత

**- ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో 6.3 డిగ్రీలుగా నమోదు**
**- 12 జిల్లాల్లో సింగిల్ డిజిట్**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: తెలంగాణలో చలిపంజా విసురుతున్నది. అల్పపీడన ప్రభావంతో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. పెరిగిన చలి తీవ్రతతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో రాష్ట్రంలోనే అత్యల్పంగా 6.3 డిగ్రీలు నమోదైనట్టు వాతావరణశాఖ వెల్లడించింది. 2వ పేజీలో...




**ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన విపక్షం అటు మండలిలోనూ సేమ్ సీన్**

## వాడీవేడిగా అసెంబ్లీ
# సమావేశాలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16,: తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 9న ప్రారంభమయ్యాయి. ఆ రోజు తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించిన ప్రకటన చేసిన తర్వాత సమావేశాలు వాయిదా పడ్డాయి. ఇన్ని రోజుల వాయిదా తర్వాత ఇవాళ పునఃప్రారంభమయ్యాయి. ప్రారంభమైన క్షణం నుంచే సభ హాట్ హాట్ మారిపోయింది. అధికార విపక్షాల మధ్య తీవ్ర వాదోప వాదాలు జరుగుతున్నాయి. ఇటు అసెంబ్లీ, అటు మండలిలో పోటాపోటీగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలోని అప్పులు ఆదాయాలపై ప్రభుత్వం తప్పుడు సమాచారం ప్రజలకు చేర వేస్తోందని ఆరోపించిన బీఆర్ఎస్ ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ పెట్టేందుకు స్పీకర్‌గడ్డం ప్రసాద్ అనుమతి కోరారు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు. తెలంగాణ శాసనసభ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం నోటీసు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. 2వ పేజీలో...



## జాబ్ క్యాలెండర్
# అమలు చేస్తాం

*-పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశాం*
*-ఉద్యోగాల భర్తీతో యువత అసంతృప్తి*
*-తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 56 వేల ఉద్యోగాలు భర్తీ*
*-డిప్యూటీ సీఎం శాసనమండలిలో మల్లు భట్టి విక్రమార్క*

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: నోటిఫికేషన్లు విడుదల చేయడం అంటే ఉద్యోగాలు ఇవ్వడం కాదని, ఇది గత పాలకుల విధానమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 7వ పేజీలో...



## రాజ్యాంగ పరీక్షణకు తీసుకున్న
# చర్చలేవీ

**నెహ్రూను విమర్శించడం ఎంతవరకు సబబు రాజ్యసభలో చర్చలో ఏకిపారేసిన మల్లిఖార్జున ఖర్గే**

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్16 : రాజ్యసభ లో రాజ్యాంగంపై వాడీవేడి చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. నిర్మలా సీతారామన్ జేఎన్‌యూ నుంచి పట్టభద్రురాలు, ఆర్థిక నిపుణురాలు కావొచ్చు గానీ.. ఆమె చర్యలు మాత్రం బాగాలేవంటూ విమర్శించారు.'భాజపా విభజన సూత్రాన్ని నమ్ముతోంది. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి. భాజపా పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను భాజపా కించపరుస్తోంది. దేశం కోసం భాజపా ఎప్పుడూ పోరాటం చేయలేదు. అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరం. రాజ్యాంగానికి భాజపా అనుకూలమా? వ్యతిరేకమా? ప్రాథమిక సమస్యల పరిష్కారానికి భాజపాకు ఆసక్తిలేదు అంటూ విమర్శలు చేశారు. 2వ పేజీలో...



## పోలవరం ఎపికి
# గేమ్ ఛేంజర్

**- నదుల అనుసంధానంతో నీటి సమస్యకు చెక్**
**- రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్ట్ సరర్వనాశనం**
**- పోలవరంపై అధికారులతో సమీక్ష..సందర్శన**
**- పోలవరం, అమరావతి రెండు కళ్లు**
**- సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి**

ఏలూరు,, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్16 : ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత పోలవరం, అమరావతి రెండు కళ్లు అని.. పోలవరం రాష్టానికి జీవనాడి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సీఎం అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రివర్స్ టెండరింగ్ పేరుతో అప్పటి కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చి బయటకు పంపేశారని.. అప్పటి కాంట్రాక్టర్‌ను మార్చి రాటిఫికేషన్‌కు పంపించారు దుర్మార్గులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి అవినీతి, కుట్ర, అనుభవరాహిత్యం వలన అంతా నాశనం చేశారన్నారు. దీంతో ఐదేళ్ల పోలవరం వెనకబడిందన్నారు.

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్16 : తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాడి వేడిగా చర్చ జరిగింది. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు విడుదల చేస్తున్నారని..కానీ సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిప డ్డారు. రూ.691 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. దీనికి మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వమే ఈ బకాయిలు చెల్లించాల్సి ఉంటే బాగుండేదని చురకలంటించారు. బిఆర్ఎస్ అంటే బకాయిల రాష్ట్ర సమితిగా మారిందని దుయ్యబట్టారు. సర్పంచ్ ల బకాయిలు తమ ప్రభుత్వానికి బిఆర్ఎస్ వారసత్వంగా ఇచ్చిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నెలా రూ.274 కోట్లు గ్రామ పంచాయతీలకు ఇచ్చామని హరీశ్ చెప్పారు. అయితే ప్రభుత్వ తీరునకు నిరసనగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సోమవారంఉదయంమళ్లీఅసెంబ్లీ సమావేశా లు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మాట్లాడుతూ.. సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వా న్ని ప్రశ్నించారు. రూ. 691 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. రాష్ట్రంలోబడా కాంట్రాక్టర్లకుమాత్రం బిల్లులువస్తున్నాయి విమర్శిం చారు. ఏడాదిగా బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెడుతున్నారని నిలదీశారు. గవర్నర్, మంత్రులను కలిసి సర్పంచులు మొరపెట్టుకున్నారని.. చలో అసెంబ్లీ చేపడితే నిరసనకారులను అరెస్టు చేశారని చెప్పారు. అయితే, సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వట్లేదని బిఆర్ఎస్ మెంబర్స్ నిరసన తెలుపుతూ..శాసనసభ నుంచి వాకౌట్ చేశారు.



పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి లైఫ్ లైన్ అవుతుందన్నారు. గొల్లపల్లి, బనకచర్లకు మూడు దశల్లో అనుసంధానం చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా పోలవరం నిర్మాణ పనులపై అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరంకు పనులకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు అధికారులు వెల్లడించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు నీటి సమస్య లేకుండా చేయొచ్చని ఆయన అన్నారు. పోలవరం ఎంతో ప్రాముఖ్యత ఉన్న ప్రాజెక్టు.. 2014-19 మధ్య రేయింబవళ్ళు పని చేశామని ఆయన అన్నారు. టీడీపీ హయాంలో 72శాతం పనులు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. 2019లో ప్రభుత్వం మారిన వెంటనే కాంట్రాక్టర్లను మార్చారని, రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టు ను నాశనం చేసారన్నారు. కుట్ర, కుతంత్రాలు, రాజకీయాలతో ప్రాజెక్టు సర్వ నాశనం చేసారని, 2020తర్వాత వచ్చిన వరదలతో గ్యాప్ 1 లో రెండు వందల మీటర్ల మేర అగాధాలు ఏర్పడ్డాయని, వైబ్రో కాంపాక్షన్ ద్వారా ఇసుకతో ఆగాధాలు పూడ్చి పనులు చేయాలన్నారు. ప్రాజెక్టు నిర్లక్ష్యం చేయడం వల్ల2,400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని, ఖీఓఅ, ఒఓఅ కెనాల్ పనులు పూర్తి చేయాల్సి ఉందని, పోలవరం 2026అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నామన్నారు సీఎం చంద్రబాబు. ఎప్పుడెప్పుడు ఏ పని చేయాలనే విషయంలో అధికారులు పూర్తి క్లారిటీతో ఉండాలి..ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యేదని, పట్టిసీమ



లేకుండా ఉంటే కృష్ణ డెల్టా ఎడారిగా మారేదన్నారు. ఒక వ్యక్తి అలసత్వానికి పోలవరం ఒక నిదర్శనమని, నాశనం అయినా ప్రాజెక్టు ను గాడిలో పెట్టడమే కాకుండా పూర్తి చేయడం లక్ష్యమన్నారు సీఎం చంద్రబాబు. తెలిసి చేసినా , తెలియక చేసినా తప్పు తప్పే అని చంద్రబాబు అన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కూడా రాష్ట్రానికికి నీటి సమస్య ఉండదని తెలిపారు. చైనాలో ఉ ండే త్రీ జాగాడ్జెస్ డ్యాం కంటే పోలవరం ఎత్తయిన ప్రాజెక్టు అని చెప్పుకొచ్చారు. 2014లో తెలంగాణాలోని ఏడు మండలాలు ఇస్తేనే ప్రమాణం చేస్తానంటే, కేంద్రం ఆ మండలాలను విలీనం చేశారని తెలిపారు. అప్పట్లో డయాఫ్రం వాల్‌ను460 కోట్లతో బావర్ సంస్థ నిర్మించిందని.. మొత్తం మీద 72 శాతం పనులు చేశామన్నారు. 30 సార్లు పోలవరం వచ్చానని.. అలాగే 80 సార్లు వర్చువల్‌గా రివ్యూ చేసినట్లు తెలిపారు. అటువంటి ప్రాజెక్టును వైసీపీ సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. 2020లో కాపర్ డ్యాం గ్యాప్‌ను కట్టకపోవడంతో వరద వలన డయాఫ్రం వాల్ దెబ్బతిందని.. ఇప్పుడు డీ వాల్ కట్టాలంటే రూ.2400 కోట్లు అదనంగా అవుతుందన్నారు. రూ.440 కోట్లు అప్పటి డి వాల్‌కు అయ్యిందని.. కేంద్రం పోలవరంకు ఇచ్చిన నిధులను మళ్ళించారన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి సివిల్ వర్క్స్ 71.3 శాతం తాము చేస్తే, వారు కేవలం 3.5 శాతం మాత్రమే చేశారని వెల్లడించారు. రూ.12,150 కోట్లను మొదటిదశ గా కేంద్రం మంజూరు చేసిందని.. రూ.2150 కోట్లు నిధులను విడుదల చేశారన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని.. పనులను వేగవంతం ఇతర రాష్ట్రాలతో కొంత వివాదాలు ఉన్నాయి.. వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు. 'మంచి చేసే వారితో పాటు చెడు చేసేవారిని గుర్తుంచుకోవాలి. విధ్వంసం చేశారు.. చూస్తుంటే చాలా బాధ అనిపిస్తుంది. 2019తరువాత కూడా టీడీపీ అధికారంలో ఉంటే 2021నాటికు ప్రాజెక్టు పూర్తయ్యేది. ఒక వ్యక్తి మూర్ఖత్వానికి , రాక్షసత్వానికి ప్రాజెక్టు బలయ్యింది. నాశనం చేసిన ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను దేవుడు నాకు అప్పగించింది. అయిదేళ్ల కాలంలో ప్రాజెక్టు పనులు చేయకపోవడం వలన రూ.15 వేల కోట్ల వరకు నష్టం వచ్చి ఉంటుంది. ప్రాజెక్టు పూర్తయితే, ఆ లాభం కూడా వచ్చి ఉండేది. అది కూడా నష్టపోయారు. హైదరాబాద్ ఆదాయం వలన సరాసరి ఆదాయంలో తెలంగాణ దేశంలో మొదట స్థానంలో ఉంది. పోలవరం, అమరావతి రెండు కళ్లను పొడిచేసి, నాశనం చేశారు. ప్రజలు వారికి శిక్ష విధించారు. 11 సీట్లు ఇచ్చారు.. కాని నష్టపోయిన దానిని రికవరీచేయలేం. రాష్ట్రంలో గత ఆరునెలలుగా బూతులు లేవు . అంతకుముందు ప్రతీ రోజు బూతులు మాట్లాడేవారు. ఇప్పుడు అక్కడక్కడ మాత్రమే వినిపిస్తున్నాయి. వాటిని కట్టడి చేయగలిగాం కానీ, నష్టాన్ని భర్తీ చేయలేకపోతున్నాం. పోలవరం ప్రాజెక్టుకు నేను ఇచ్చిన అన్ని డెడ్ లైన్లను పూర్తిచేశాం. ఒక్కొక్కసారి విధి డెడ్ లైన్‌ను మార్చుతుంది. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్‌ను రెండు దశల్లో పూర్తి చేస్తాం. మొదటి దశలో 41.15మీటర్ల ఎత్తులో ముంపుకు గురయ్యే నిర్వాసితులకు, రెండవ దశలో 45.75మీటర్ల ఎత్తులో ముంపుకు గురయ్యే నిర్వాసితులకు పూర్తి చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరంలో పర్యటన ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు తిరిగి అమరావతికి బయలుదేరి వెళ్లారు. ఆయనవెంట మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.

## నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి

### రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభ్యుతం లేఖ



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16 : భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రాసిన లేఖల విషయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానమంత్రి సంగ్రహాలయం కోరింది. 2008లో ఆ లేఖలను సోనియా గాంధీ తీసుకెళ్లినట్లు పేర్కొంది. వాటిని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని లేఖలో విజ్ఞప్తి చేసింది. చరిత్రక ప్రాముఖ్యత కలిగిన నెహ్రూ లేఖలను జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆ లేఖలను సోనియా గాంధీకి పంపారు. అప్పటి నుంచి అవి సోనియా వద్దే ఉన్నాయి. ఆ లేఖలను తిరిగి అప్పగించాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే ప్రధాన మంత్రి లైబ్రరీ కోరింది. దీనిపై స్పందించకపోవడంతో రాహుల్ గాంధీకి డిసెంబర్ 10న మరోసారి లేఖ రాసింది. కనీసం ఫొటో కాపీలు లేదా డిజిటల్ కాపీలైనా అందజేయాలని అందులో కోరింది.

## నేడు లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

**మొదటిపేజీ తరువాయి...**

వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్‌షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉ ంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.

## క్షేత్రస్థాయిలోకి వైద్యం



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: పెద్దపెల్లి జిల్లా బసంత నగర్ లోని వడ్డెర కాలనీలో నిర్వహించుచున్న నిక్షయ్ శిబిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అన్నా ప్రసన్న కుమారి ఆకస్మికంగా సందర్శించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా నిర్వహించు ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి గ్రస్తుల ను గుర్తించుటకు తెమడ పరీక్షలను సేకరించుట, ఎక్స్ రే పరీక్షలు అవసరమైన వారిని పరీక్షకు తరలించుట పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలి అని అన్నారు. వడ్డెర కాలనీ, బసంత నగర్ లో నిర్వహించిన శిబిరం నందులో 37 తెమడ పరీక్షలు, అప్పన్నపేట యందు19 తెమడ పరీక్షలు సేకరించారు. వీటిని క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు టి- హబ్ డయాగ్నోసిస్ కేంద్రము కు పంపించారు . అప్పన్నపేట యందు జరిగిన నిక్షయ్ శిబిరమును టి. బి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కే. వి సుధాకర్ రెడ్డి పర్యవేక్షించారు.

## రాష్ట్రంపై చలిపంజా..

**మొదటిపేజీ తరువాయి...**



నిర్మల్ జిల్లా తాండ్రలో 6.6, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో 6.7, సంగారెడ్డి 6.8, కామారెడ్డి 7.6, నిజామాబాద్ 7.7, మెదక్ 8, జగిత్యాల 8, వికారాబాద్ 8.2, రాజన్నసిరిసిల్ల 8.6, సిద్దిపేట 8.6, రంగారెడ్డి 8.9, పెద్దపల్లిలో 9.5 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. మిగతా జిల్లాల్లో 15 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లోనూ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 14 డిగ్రీల సెల్సియస్‌కు తకువగా నమోదయ్యాయి. రానున్న రోజుల్లో చలితీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నదని హెచ్చరించింది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## రాజ్యాంగ పరిక్షణకు తీసుకున్న చర్యలేవీ

**మొదటిపేజీ తరువాయి...**

జాతీయ జెండా, రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించని వారు.. రాజ్యాంగంపై మాకు పాఠాలు చెబుతున్నారు. అవాస్తవాలతో దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నారు. గోబెల్స్ కంటే కూడా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆహార భద్రత చట్టం కొవిడ్ సమయంలో పేదలను ఆదుకొంది. రాజ్యాంగం బలోపేతానికి ప్రధాని ఏం చర్యలు తీసుకున్నారు? ఏం సాధించామో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి' అన్నారు. 'మనుస్మృతి ఆధారంగా లేదని రాజ్యాంగాన్ని ఆరెస్సెస్ వ్యతిరేకించింది. రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను వారు అంగీకరించలేదు. 2002 జనవరి 26న తొలిసారి ఆరెస్సెస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎగురవేయాల్సిన తప్పనిపరిస్థితి ఎదురైంది. ప్రధాని నరేంద్ర మోదీ అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలకు రూ.15లక్షలు చొప్పున వేస్తానని అవాస్తవాలు చెప్పారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేసేందుకు గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేశారు? 1971లో పాకిస్థాన్‌ను భారత్ ఓడించి తూర్పుపాకిస్థాన్‌కు (నేటి బంగ్లాదేశ్) విముక్తి కల్పించిన రోజు (డిసెంబర్ 16న)ను విజయ్ దివస్‌గా చేసుకొంటున్నాం. బంగ్లాదేశ్‌లో మైనార్టీలను ఆదుకోవడంలో ఇందిరా గాంధీని భాజపా నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలి' అని సూచించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో చర్చ మొదలయ్యింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే సోమవారం సభలో ప్రసంగిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'అమిత్ షా పెద్ద వాషింగ్ మిషన్ కొన్నాడు. ఆ మెషిన్‌లోకి ఎవరెళ్లినా.. వారు పరిశుద్ధులై బయటకొస్తారు' అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షపార్టీ నేతలపై ఈడి దాడులతో కేంద్రం అవినీతిపరులుగా ముద్ర వేస్తోంది. ఆ సమయంలో వారు బిజెపిలోకి చేరుతున్నారు. వీరలా బిజెపిలోకి చేరగానే.. అవినీతిపరులు కాస్తా.. నీతిపరులైపోతున్నారన్న అర్థం వచ్చేలా సభలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఏదైనా రాష్ట్రం లేదా ప్రాంతంలో మీకు వ్యతిరేకంగా ఓటు వేస్తే? వ్యతిరేకంగా మీరు ప్రతీకారం తీర్చుకోకూడదు' అని ఖర్గే హితవు పలికారు. కాగా, ఎగువ సభలో మణిపూర్ సంక్షోభం అంశాన్ని ఖర్గే లేవనెత్తారు. ప్రధాని మోడీ ఎన్నికలు ఎక్కడుంటే అక్కడికి వెళ్తారు. కానీ ఆయన ఇంతవరకు మణిపూర్ వెళ్లలేదు. అక్కడికెళ్లేందుకు ఆయన ఇష్టపడడం లేదు అని ఖర్గే విమర్శించారు. అదే సమయంలో రాహుల్ మణిపూర్‌కి వెళ్లారని, అక్కడి యాత్ర చేపట్టారని ఖర్గే గుర్తు చేశారు. 'మీకు చాలా భద్రత ఉంది. అయినా మణిపూర్‌కి మీరెందుకు వెళ్లడం లేదు? మీరు ఈ సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు' అని ఖర్గే ప్రధానిని నిలదీశారు.

## మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్16 : తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. జనవరి 29న ఇంటర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

### జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్

గద్వాల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, పరీక్షల నిర్వహణ కొరకు 25 పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు 144 సెక్షన్ తొ పాటు అన్ని రకాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 8722 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉ ండగా, మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 49.48 శాతం మంది హాజరయ్యారు. ఇక రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 48.06 శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

విషయం చెబుతున్నాయి. ముఖ్యంగా టూవీలర్ ప్రమాదలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారు కూడా ద్విచక్ర వాహనదారులే అధికం. దీనికి వారి నిర్లక్ష్యం కూడా కారణమవుతోంది. బైక్ నడపడంలో తాము నేర్పరులమని, హెల్మెట్ అవసరం లేదని, ఇది శిరోభారమని భావించేవారు మనలో చాలా మందే ఉన్నారు. హెల్మెట్ భారం కాదు అది ఒక రక్షణ కవచం. యువత బైక్ ఎక్కితే చాలు రయ్ రయ్ మని దూసుకుపోతుంటారు. మితిమీరిన వేగం, మద్యం మత్తులో నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. ఇటీవల యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ఓవర్‌టేక్ చేయడం, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి. శరీరానికి తలకాయ ప్రధానం, ఇంద్రియాలలో నైనం ప్రధానం, షడ్రుచులలో ఉప్పు ప్రధానం, నదులకు నీరు ప్రధానం' అని సుభాషిత రత్నావళి చెబుతుంది. కానీ, శిరస్సుకు శిరస్త్రాణం ప్రధానం అని జీవితం చెబుతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. హెల్మెట్ లేకపోతే ఏమౌతుందిలే అన్న చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలను కోల్పోతున్నారు. దేశంలో ఏడాదికి సగటున 1.78లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, అందులో 60మంది 18నుంచి 34 ఏళ్లలోపు వారేనని సాక్షాత్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు. దేశంలో ప్రతి గంటకూ దాదాపు 53 ప్రమాదాలు, 19 మరణాలు జరుగుతున్నాయి. దీనిలో 45శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలే. దేశంలో ప్రస్తుతం యువ జనాభా ఎక్కువగా వుంది. అయితే, ప్రస్తుతం 15 ఏళ్ల లోపు వున్న బాలల శాతం 2036 నాటికి గణనీయంగా తగ్గనుందని 'భారతదేశంలో మహిళలు-పురుషులు 2023' నివేదిక వెల్లడిస్తోంది. దీనికంటే ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ద్విచక్ర వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారిలో ఎక్కువమంది యువతే కావడం. తెలుగు రాష్ట్రాలలో హెల్మెట్ ధరించకుండా బైక్‌లు నడుపేవారి సంఖ్య అధికంగా ఉంది. హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని ఎ.పి హైకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. తాజాగా 'హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని, గత జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఏపీలో 667 మంది చనిపోయారని' తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హెల్మెట్ వినియోగించేలా చేయడంలో పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే అంతమంది చనిపోయారని, పోలీసుల అలసత్వం వల్లే ఈ పరిస్థితి నెలకొందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక పరిమితి వరకే బండి వేగం మన చేతుల్లో వుంటుంది. ఆ పరిమితి దాటితే ఆ వేగాన్ని కంట్రోల్ చేయడం కష్టం. వేగాన్ని నియంత్రిం చుకోలేకపోతే అది ప్రమాదానికి దారితీస్తుంది. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని 'మోటారు వాహనాల చట్టం 1998లోని 129, 177 సెక్షన్లు చెబుతున్నాయి. దీని ప్రకారం జరిమానా విధించడమే కాదు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది. మనం ప్రయాణించే రోడ్డు రేస్ ట్రాక్ కాదు. వాహనం ఎక్కగానే రేసింగ్ మూడ్‌లోకి వెళ్లిపోవడం వల్ల కోరి ప్రమాదాన్ని తెచ్చుకోవడమే అవుతుంది. టైర్లు, బ్రేకులు, బైక్ కండిషన్ పట్ల శ్రద్ధ పెట్టాలి. చాలావరకు రోడ్డు ప్రమాదాలు, టైర్లు, బ్రేకులు విఫలమవడం వల్లనే జరుగుతాయి. హెల్మెట్ ధరిస్తే? ప్రాణాలు కోల్పోకుండా కనీసం గాయాలతోనైనా బయటపడే అవకాశం వుంటుంది. హెల్మెట్లు ప్రమాదాలలో మరణాన్ని నివారించగలవు, నిరోధించగలవు. అయితే, అది మాత్రమే చాలదు. బైక్ నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మీకే కాదు, తోటి ప్రయాణీకులకు కూడా ప్రమాదమే నన్న విషయం గుర్తించాలి.



కాంగ్రెస్‌లో ప్రముఖ స్థానం ఆక్రమించాడు. 1939లో గాంధీజీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీపడి నేతాజీ చేతిలో ఓడిపోయిననూ 1948లో పురుషోత్తమ దాస్ టాండన్ పై విజయం సాధించాడు. ఆ తర్వాత పార్లమెంటు సభ్యుడిగా, మధ్యప్రదేశ్ గవర్నర్గా పనిచేశాడు. రాష్ట్రం బయట పనిచేసిననూ తెలుగు భాషపై మమకారం కోల్పోలేదు. తను స్థాపించిన ఆర్థిక సంస్థలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని సూచించాడు.పశ్చిమ గోదావరి జిల్లా గుండుకొలను గ్రామంలో 1880, నవంబర్ 24 న బ్రాహ్మణుల ఇంటిలో పట్టాభి జన్మించాడు. వారి ఇంట్లో ప్రతి సంవత్సరం రామపట్టాభిషేకం జరిపే ఆచారం ఉండేది. అందుకే తల్లిదండ్రులు పట్టాభి సీతారామయ్య అనే పేరు పెట్టినారు. ఇతని తండ్రి భోగరాజు వెంకట సుబ్రహ్మణ్యం పంతులు గుండుగొల్లు గ్రామ కరణంగా పనిచేసేవాడు. సీతారామయ్యకు ఒక అన్న ఆరుగురు అక్కచెల్లెళ్ళు ఉన్నారు. ఇతని నాలుగవయేటనే తండ్రి మరణించడంతో కుటుంబభారం తల్లి గంగమ్మ మీద పడింది. పిల్లల విద్యాభ్యాసం కొరకు ఆమె తన కుటుంబాన్ని ఏలూరుకు తరలించింది. ఇతడు తన ప్రాథమిక విద్యను ఏలూరు లోని మిషన్ హైస్కూలులో చదివాడు. అక్కడ మెట్రిక్యులేషను పూర్తి అయిన తరువాత బందరులోని నోబుల్ కాలేజీలో ఎఫ్.ఎ. పరీక్ష ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైనాడు. అక్కడ రఘుపతి వెంకటరత్నం నాయుడుకు ఇతడు ప్రియశిష్యుడు. ఉన్నత విద్యకై మద్రాసు (నేటి చెన్నై) వెళ్ళి మద్రాసు క్రైస్తవ కళాశాల నుండి బి.ఏ. డిగ్రీ 1900లో పొందాడు. ఆ తరువాత ఇతడు మద్రాసులోని ప్రభుత్వ వైద్యకళాశాలలో ఎం.బి.సి.ఎం. డిగ్రీ 1905లో సాధించి డాక్టరు కావాలనే తన ఆశయాన్ని నెరవేర్చుకున్నాడు.పిఠాపురం మహారాజావారి కోరికను కాదని బందరులో డాక్టరుగా జీవితాన్ని ఆరంభించాడు పట్టాభి. బందరు జీవితం పట్టాభిని బాగా తీర్చిదిద్దింది.చదువు పూర్తైన తర్వాత మచిలీపట్నంలో డాక్టరుగా ప్రాక్టీసు పెట్టాడు కానీ లాభదాయకమైన సంపాదనను వదులుకొని గాంధీజీచే ప్రభావితుడై బ్రిటిషు వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొన్నాడు. కాంగ్రెస్ పార్టీలో పట్టాభీ గాంధీజీకి అతి సన్నిహితంగా ఉండేవాడు. 1939లో భారత జాతీయ కాంగ్రేసు పార్టీ అధ్యక్ష పదవికి అతివాద అభ్యర్థి అయిన సుభాష్ చంద్రబోస్కు వ్యతిరేకముగా, మహాత్మా గాంధీ అభిమతానికి దగ్గరైన వాడిగా పట్టాభిని పోటీలో నిలబెట్టారు. అయితే నేతాజీ పెరుగుతున్న ప్రాబల్యం, పట్టాభి స్వాతంత్ర్యానంతరం, తమిళ



ఆధిపత్యమున్న కొన్ని జిల్లాలను భావి తెలుగు రాష్ట్రములో కలపటానికి మద్దతునిస్తున్నాడన్న భావన ఈయన ఓటమికి కారణమయ్యింది. పట్టాభి ఓటమి తన ఓటమిగా గాంధీజీ భావించి బాధపడ్డాడు. ఆ తరువాత మళ్ళీ 1948లో జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో పురుషోత్తమ దాస్ టాండన్ పై గెలిచి స్వతంత్ర భారత తొలి కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవతరించాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభములో కాంగ్రెసు పార్టీ కార్యాచరణ వర్గంలో పనిచేస్తూ ఉండగా మొత్తం కార్యాచరణ వర్గ సహితంగా పట్టాభిని అరెస్టు చేసి మూడేళ్లపాటు అహ్మద్ నగర్ కోటలో బయటి వ్యక్తులెవ్వరితో సంబంధాలు లేకుండా బంధించి చిత్రహింసల పాలు చేశారు. బందీగా ఉన్న ఈ సమయంలో పట్టాభి తన దినచర్యను గూర్చి విస్తారమైన డైరీ నిర్వహించాడు. దీనినే ఆ తదనంతరం ఫెదర్స్ అండ్ స్టోన్స్ (ఈకలు, రాళ్ళు) గా ప్రచురించారు.పట్టాభి 1907 బాంబే కాంగ్రెస్ సభలకు హాజరై స్వదేశీ నినాదం మీదప్రసంగించారు.అదే సంవత్సరం లాల్, బాల్, పాల్ త్రయంలోని బిపిన్ చంద్రపాల్ ఆంధ్రలోని పర్యటించారు. దాని ఫలితంగా కోస్తాఆంధ్రలో జాతీయోద్యమానికి నూతన ఉత్తేజం చేకూరింది.1908లో జరిగిన మొదతి మితవాద కాంగ్రెస్ కు పట్టాభి హాజరయ్యారు. బందరులో జాతీయ కళాశాల స్థాపన ఉద్దేశం ఏర్పడింది.1910లో బందరులో ఆంధ్రజాతీయ కళాశాల స్థాపించబడింది. ఆ కళాశాలలో 1914లో కుటీర పరిశ్రమలూ, 1916లో చేనేత ప్రవేశపెట్టారు. గాంధీజీ ఆకళాశాలను 1921,29లలో దర్శించి సంతోషపడ్డారు. 1916లో మొదటిసారిగా పట్టాభిగారు మద్రాసు కాంగ్రెస్ కమిటీ సహాయంలో సభ్యుడయ్యారు.

తేడాలో ఆచార్య ఎన్.జి. రంగా ఓడిపోవడానికి పట్టాభి అదృశ్యహస్తం ముందంటారు కొందరు.1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడడంతో రాష్ట్ర రాజకీయాలలో పట్టాభి ప్రాబల్యం తగ్గింది. జాతీయ రాజకీయాలలో పట్టాభికి తుల్యమైన పాత్రను పోషించిన ఆంధ్రులు ఎక్కువమంది లేరనే చెప్పవచ్చును.ప్రథమంలో లాల్-బాల్-పాల్ ల అతివాద ధోరణిపట్ల మొగ్గుచూపినా రానురాను పట్టాభి గాంధీజీకి దగ్గర కాసాగారు.తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దాని కొరకు పట్టాభి ఎంతగానో కృషిచేశాడు. పట్టాభి చొరవతోనే ఆంధ్ర రాష్ట్రోద్యమానికి అంకురార్పణ 1908లో బందరులో జరిగింది. బందరు సమావేశంలో తెలుగు జిల్లాల ప్రముఖులందరూ సమావేశమై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం గురించి చర్చించారు. ఆ తరువాతనే 1913లో బాపట్లలో తొలి ఆంధ్రమహాసభ జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవశ్యకత గురించి పట్టాభి ఆంగ్లంలో ఒక గ్రంథమే రచించాడు. పట్టాభి కృషి వల్లనే 1920లో కాంగ్రెసు పార్టీ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు సూచనప్రాయంగా ఆమోదించింది.పట్టాభి సీతారామయ్య ఎన్నో ఆర్థిక సంస్థలను స్థాపించాడు. ఆంధ్రా బ్యాంకు (1923లో స్థాపన), ఆంధ్రా ఇన్స్యూరెన్స్ కంపెనీ, భారత లక్ష్మీ బ్యాంకు, కృష్ణా కో-ఆపరేటివ్ బ్యాంకు మొదలగునవి స్థాపించాడు. ఆంధ్రాబ్యాంకు ద్వారా వ్యవసాయదారులకు ఋణాలిచ్చి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడినాడు. చిన్న మొత్తంలో డిపాజిట్లు సేకరించి పొదుపును ప్రోత్సహించాడు.ఇతడు 1919లో మచిలీపట్నం నుండి జన్మభూమి అనే ఆంగ్ల వారపత్రికను స్థాపించాడు. ఆ కాలంలో ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో ఆంధ్రుల సంపాదకత్వంలో వెలువడే ఆంగ్ల పత్రికలు లేవు. ఆ కొరతను తీర్చడానికి ఇతడు జన్మభూమిని ప్రారంభించాడు. ఈ పత్రిక ఇతని సంపాదకత్వంలో 1930 వరకు వెలువడింది. ఈ పత్రికలోని సంపాదకీయ వ్యాసాలు ఇతని ఆంగ్లభాషా నైపుణ్యాన్ని దేశానికి చాటింది. నాటి త్రయం పట్టాభి రామయ్య, కొంపెల్ల హనుమంతరావు, ముట్నూరు కృష్ణారావు గారి త్రయం 1902లో కృష్ణాపత్రికను స్థాపించారు.స్వాతంత్ర్యం తరువాత 1948లో కాంగ్రెసు అధ్యక్ష పదవి పోటీలో నెగ్గి పీఠాన్ని అధిష్టించాడు. ఆ తరువాత 1952లో రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై పార్లమెంటులో ప్రవేశించాడు. 1952 నుండి 1957 వరకు మధ్యప్రదేశ్ గవర్నరుగా పనిచేశాడు. తెలుగు ప్రజలకు ఎంతగానో తోడ్పాటు అందించిన పట్టాభి 1959, డిసెంబర్ 17న స్వర్గస్థుడయ్యాడు. వీరి గౌరవార్థం 17 -12-1997 న ఒక ప్రత్యేక తపాల బిళ్ళను విడుదల చేసారు.

# బెస్ట్ మెకానిక్ కు ఘన సత్కారం

## రామగుండంలో 43 సంవత్సరాలు పేద ఆటో డ్రైవర్లకు సహాయం



**రామగుండం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:** స్థానిక గోదావరిఖని హనుమాన్ నగర్ లోని జనతా గ్యారేజ్లో 43 సంవత్సరాలు ఆటో మెకానిక్ మాణిక్యాల సదానందం రెడ్డి ఎంతోమంది పేద ఆటో డ్రైవర్లకు అండగా ఉంటూ తక్కువ ధరలో వారికి ఆటోలు రిపేరు చేయడమే కాకుండా ఆటో డ్రైవర్లకు ఆపదలో ఉన్నవారికి నేను ఉన్నానంటూ తనవంతుగా సహాయం అందిస్తూ రామగుండం ఆటో యూనియన్లు కు అండగా ఉంటూ వారికి ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. రామగుండం లోని ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు బజాజ్ డీజిల్ ఆటో మెకానిక్ సదానందం రెడ్డి సేవలను గుర్తించి మాణిక్యాల సదానందం రెడ్డికి రామగుండం ప్రాంతం ఆటో బెస్ట్ మెకానిక్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సోమవారం నాడు హనుమాన్ నగర్ లోని జనతా గ్యారేజ్ లో ఆటో డ్రైవర్ లంతా శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనతా గ్యారేజ్ ఆటో స్టోర్ యజమాని గడ్డం మల్లేష్ ఆటో డ్రైవర్లు ముని గాల నరేష్ అజ్జు మెకానిక్ శనివారపు రవీందర్, ఆంటోనీ, జే రాజలింగం ఎండి అసద్ అలీ , ఎండి ఫీర్ మహ్మద్,ఎండి సమీర్ , రోడ్డ శంకర్, గుర్రం రమేష్, ఎంఎ అజార్ , ఎం. శ్యామ్, బి శేఖర్, ఎస్.కె అక్బర్, ఈ మల్లేష్,వి సంపత్, వి భాస్కర్, ఆడెపు రవి,గడ్డం రవి, జెట్టి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకుల వినతి..!



**కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిలిపలకు వెళ్లేదారిలో నూతలగుంట వద్ద గతంలో నిర్మించిన స్మశాన వాటిక నిరుపయోగంగా మారిందని దీనిని వినియోగంలోకి తీసుక వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ.. సోమవారం ఎంపివో భాస్కర్ కు మండల బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అక్కడ పందుల నివాస కేంద్రంగా తయారై తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతుందని పేర్కొన్నారు. ఆ స్మశాన వాటిక అసంపూర్తితో ఉన్న కారణం చేత ప్రజలకు ఉపయోగంలోకి రాకపోవడం వలన అది చెత్తాచెదారంతో మారిందని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో జంతు కళాభారాలను వేయడం వలన ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వెంటనే తగు చర్యలను చేపట్టి అక్కడ చెత్తను తొలిగించి పరిశుభ్రత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ధోబిఘాట్ నిర్మాణం జరిగిన ఉపయోగలోకి లేకపోవడం వలన నిరుపయోగంగా తయారైందని దానిని కూడా ఉపయోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. నూతలకుంట మంచినీటి సరస్సుగానైనా కావాల్సిన ఏర్పాట్లను దాని నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ చొరవ చూపెట్టాల్సిందిగా, వైకుంఠధామం పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల రూపకల్పన వెంటనే చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ నాయకులు తోట రాజ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎపికి మూడ్రోజులపాటు వర్ష సూచన

**అమరావతి,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:** దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మూడురోజులపాటు ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణ శాఖ అధికారుల వివరాల మేరకు ఆగ్నేయ బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనం ప్రభావంతో సోమవారం ఉదయం దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తు వరకు వరకు విస్తరించింది. తరువాత రెండు రోజులలో బాగా గుర్తించబడిన అల్పపీడనంగా బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశముంది. పలుచోట్ల ఈశాన్య గాలులు వీస్తాయి. వీటి ఫలితంగా ఉత్తర కోస్తా ఆంధప్రదేశ్, యానాంలలో, దక్షిణ కోస్తా, రాయలసీమలోనూ ఈ మూడు రోజులపాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

# ప్రజా క్రాంతి ఎడిటర్ గాండ్ల శీనును సన్మానించిన ప్రాతికేయులు



**గోదావరి ఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు ల సంఘం ( టి యు డబ్ల్యూ జే - ఐజేయు ) కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులుగా గెలుపొందిన ప్రజా క్రాంతి ఎడిటర్ గాండ్ల శ్రీనును ఆదివారం నాడు కరీంనగర్ ప్రెస్క్లబ్లో గోదావరిఖని ప్రాంతానికి చెందిన ప్రజా క్రాంతి ప్రతినిధులు జెట్టి రాము, గడ్డం మల్లేష్ గాండ్ల శ్రీను, ఆర్ టి.వి. సబ్ ఎడిటర్ చంద్రశేఖర్ జనరల్ సెక్రెటరీగా విజయం సాధించినందుకు ఇరువురిని శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ లో విప్రో సాఫ్ట్వేర్ ఉద్యోగి గడ్డం సాయిరాం.తదితరులు పాల్గొన్నారు.

# "షాట్ ఫైరర్ పదవి కొరకు అంతర్గత అభ్యర్థులకు కౌన్సిలింగ్"



**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:** గోదావరిఖని స్థానిక టిటిసి (టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్) నందు "షాట్ ఫైరర్ పదవి కొరకు సోమవారం నాడు అంతర్గత అభ్యర్థులకు కౌన్సిలింగ్" సింగరేణి వ్యాప్తంగా ఉన్న 79 షాట్ ఫైరర్ ఖాళీలను పూరించుటకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. ఆర్ జి రీజియన్ కు సంబందించిన రామగుండం ఏరియా, 1,2,3 మరియు భూపాలపల్లి ఏరియాల నుండి 28 మంది ఉద్యోగులు. ఇట్టి కౌన్సిలింగ్ కు హాజరయినారు. కౌన్సిలింగ్ కమిటి అధికారులైన ఇంచార్జ్ యస్.ఒ.టు జియం అంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డి.వై.ఎస్.సి రాజన్న, యస్.ఇ రామయ్య సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిం చటం జరిగింది. ఈ ఇట్టి కౌన్సిలింగ్ కు సంబందించిన 28 మంది ఉద్యోగులకు సీనియారిటీ ఆధారంగా వారికి వివిధ ఏరియాలో పోస్టింగ్ ఇచ్చుటకు పూర్తి పరదర్శకంగాఅధికారులసమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిం చటం జరిగింది. ఈ కౌన్సిలింగ్ లో జూనియర్ అసిస్టెంట్ రమేష్ ఇతర అధికారులు సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: దళితులకు అసైన్డ్, సీలింగ్ భూములు ఇచ్చిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీకే దక్కుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా క్యారగారి శ్రీధర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కేఎల్ఆర్ ను యూత్ కాంగ్రెస్ నాయకులు తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి సన్మానించారు. భవిష్యత్ రాజకీయాల్లో యువరక్తం నింపేందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కిచ్చెన్న తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుని ప్రభుత్వానికి, పార్టీకి వారధిగా పని చేయాలని యూత్ కాంగ్రెస్ నేతలకు లక్ష్మారెడ్డి సూచించారు. అన్ని వర్గాలతోపాటు ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా రాజకీయ అవకాశాలు, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక సమానత్వం, రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్సే అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అనతరం అధ్యక్షులు క్యారగారి శ్రీధర్, మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన పదవిని బాధ్యతగా భావించి యూత్ కాంగ్రెస్ బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వరుణ్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభన్ యాదవ్, కొంతం సందీప్, మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూరు రాజు సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.






పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నర్సరీ లలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని, రోడ్ల పై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, కంపోస్ట్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, గ్రామం నుంచి వచ్చే తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఉపయోగిస్తూ సర్వే చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన మేర లాగిన్లు సిద్ధం చేసుకోవాలని, ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ డిసెంబర్ 25 లోగా పూర్తి చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పి సీఈఓ నరేందర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోకి మధ్యప్రదేశ్ మద్యం

**-154 మద్యం బాటిల్ స్వాధీనం..**
**-రూ. రెండున్నర లక్షల విలువ చేసే మద్యం స్వాధీనం.**
**-రెండు కార్లు, ఒక బైకు ఆరు సెల్ఫోన్లు ఆరుగురు వ్యక్తులు అరెస్ట్.**



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: మధ్యప్రదేశ్ నుంచి అక్రమంగా తెలంగాణ కు రవాణా చేసినటువంటి 154 మద్యం బాటిల్లను ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. చెంగిచెర్ల ప్రాంతంలో ఎన్ డి పి ఎల్ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వచ్చిందని సమాచారం మేరకు ఎన్ టి ఎఫ్ ఎక్సైజ్ సూపర్డెంట్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో తన బృందాలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో తరుణ్ వర్మ చెంగిచెర్ల కి చెందినటువంటి వ్యక్తి మధ్యప్రదేశ్ నుంచి ఎండిపిఎల్ నాన్ డ్యూటీ పైడ్ లిక్కర్ కింద పెద్ద మొత్తంలో తీసుకువచ్చి పలు ప్రాంతాల్లో డిస్ట్రిబ్యూషన్ చేస్తూ ఉండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. మొదటగా పట్టుకున్నటువంటి కారులో 40 మద్యం బాటిళ్లు స్వాధీనం.. అతడిని విచారించగా తరుణ్ మధ్యప్రదేశ్ నుంచి తీసుకొచ్చినటువంటి మద్యం బాటిలను 154 స్వాధీనం.. రాజేంద్రనగర్ లో ఉన్నటువంటి కే సురేందర్ రెడ్డి కారులో 70 బాటిల్లు స్వాధీనం.. షేక్ పేటలోని క్రాంతి ఇంట్లో 28 మద్యం, ఎస్సార్ నగర్ కు చెందినటువంటి నాగార్జున వద్ద 16 బాటిలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తం మద్యం కేసులలో రెండు కార్లు, ఆరు సెల్ఫోన్లు, ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో తరుణ్ వర్మ రవీందర్ గౌడ్ విన్నీ కే సురేందర్ రెడ్డి క్రాంతి నాగరాజు లను అరెస్ట్ చేశారు. ఎన్ డి పి ఎల్ మద్యమును పట్టుకున్నటువంటి ఎస్టిఎఫ్ టీం బృందాన్ని ఎక్సైజ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చేవూరి హరికిరణ్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలా సన్ రెడ్డి అభినందించారు.

# మా మొర ఆలకించండి రైల్వే మంత్రిగారూ.!



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ సమస్యలపై పార్లమెంటు జీరో హవర్ లో గళమెత్తిన ఎంపీ గురుమూర్తి. తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని వివిధ రైల్వే సమస్యలపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సోమవారం పార్లమెంటు జీరో హవర్ లో గళమెత్తారు. ఈ సందర్భంగా పలు రైల్వే సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పెరుగుతున్న రైల్వే ట్రాఫిక్ దృష్ట్యా రేణిగుంట-గూడూరు మధ్య మూడవ రైల్వే లైన్ నిర్మాణం కూడా అత్యవసరమని ఎంపీ తెలిపారు. ప్రస్తుతం ఉన్న రైల్వే మార్గాలపై భారం తగ్గించి, ప్రయాణం వేగవంతం చేసేందుకు ఈ కొత్త లైన్ ఎంతో అవసరమనే విషయాన్ని వివరించారు. అలాగే పూడి , ఏర్పేడు మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడం ద్వారా స్థానిక ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగవుతుందని తెలిపారు. ఇది స్థానిక ఆర్థిక వనరుల్ని బలోపేతం చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని ఈ లైన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తెసుకోవాలని కోరారు. కోవిడ్-19 సమయంలో కొన్ని రైళ్ల స్టాపింగ్‌లను ఎత్తేశారని తిరిగి వాటిని పునరుద్ధరించాలని, అందులో భాగంగా వెందోడు, నాయుడుపేట, సూళ్లూరుపేట స్టేషన్లలో నిలిపివేసిన రైళ్ల స్టాపింగ్‌లను పునరుద్ధరించాలని అభ్యర్థించారు. తద్వారా ఈ ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని మంత్రికి ఎంపీ వివరించారు. తిరుపతి-నెల్లూరు మరియు కడప మధ్య మెము సర్వీసులు అందించడం ద్వారా నిత్యం ప్రయాణించే వారికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. గూడూరు అంబేద్కర్ నగర్ వద్ద ఇరుకైన అండర్ పాస్ కారణంగా తీవ్ర రవాణా సమస్యలు ఎదురవుతున్నాయని . దీనిని విస్తరించడం ద్వారా ట్రాఫిక్ కష్టాలను తగ్గించవచ్చని వివరించారు. తిరుపతి, విశాఖపట్నం మధ్య వందే భారత్ స్లీపర్ రైలు సేవలను అందించడం ద్వారా యాత్రికులకు వేగవంతమైన ప్రయాణ సౌకర్యాలు లభిస్తాయని ఎంపీ వివరించారు. అలాగే, తిరుపతి నుంచి వారణాసి -అయోధ్యకు కొత్త రైలు సర్వీసులు ప్రారంభించడం ద్వారా భక్తులు, యాత్రికులకు అద్భుతమైన రవాణా సౌకర్యాలను కల్పించొచ్చని గౌరవ సభ ద్వారా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి ఎంపీ గురుమూర్తి తీసుకెళ్లారు. కావున, ఈ ప్రాజెక్టులపై తక్షణం దృష్టి సారించి వాటి అమలును వేగవంతం చేయాల్సిందిగా రైల్వేమంత్రికి తిరుపతి ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

**-భక్తిపారవశ్యంలో భక్తజనం**



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం నుండి ధనుర్మాస వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి . వేకువజాము నుండే భక్తజనులు మంగళ హారతులతో స్వామివారి దేవాలయమునకు చేరుకొని స్వామివారికి మంగళ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ధనుర్మాస వైభవాన్ని భక్తులకు తెలిపారు. ఈ మార్గశిర మాసంలో శ్రీ వేంకటేశ్వర స్వామిని కొలిసిన వారికి తమ కోరికలు నెరవేరుతాయి అని తెలిపారు. స్వామివారి అమ్మవారి అలంకరణలను చూసి భక్తజనులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఆండాళ్ గోష్ఠి భక్తబృందం వికాస తరంగిణి మహిళా భక్తులు, గోవింద మాల భక్త బృందం పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# పేకాట రాయుళ్ళ అరెస్ట్



మంచిర్యాల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న ధర్మారం శివారు అడవి ప్రాంతంలో, కొంతమంది జూదరులు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాట రాయుళ్ళని పట్టుకుని వారి వద్ద నుండి 13,220/- రూపాయల నగదు, ఐదు సెల్ ఫోన్లు ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం కాసీపేట పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.

# సత్వర పరిష్కార మార్గం చూపాలి

జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు,కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 17, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సమస్యల సుడిగుండంలో కాంగ్రెస్ ప్రభుత్వం



గజ్వేల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: స్కాములు, స్కీములు, అవనితి, అక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల సుడిగుండంలో చిక్కుకుందని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. గజ్వేల్ లో సోమవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి పూటకో మాట మార్చుతూ రోజుకు డైవర్షన్ అనుసరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాలన్నీ సగానికి పరిమితం చేస్తూ ప్రజల్లో చిచ్చు పెడుతున్నారని, రుణమాఫీకి సగం నిధులను కేటాయించి సగం మంది రైతులను నట్టేట ముంచిందన్నారు. గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు లేక పారిశుద్ధ్యం ఇతర నిత్యవసర పనులకు ఆటంకం ఏర్పడినట్లు ఆరోపించారు. రాష్ట్రంలో 67 లక్షలు మంది రైతులకు 49 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయవలసి ఉండగా రూ 20 వేల కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందని మరో 29 వేల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉందని తద్వారా సగం మంది రైతులు రుణమాఫీ కాక ఆందోళన చెందుతున్నారని ఆరోపించారు. పెట్టుబడి సహాయం ఇంకా ఊసేయలేదని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ 2500 ఇస్తామని ఇంకా అమలుకు నోచుకోలేదని, వృద్ధులకు, ఒంటరి మహిళలకు రూ 4000 పెన్షన్ పెంచుతామని ఇప్పటివరకు పెంచలేదని, విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. గురుకులాల్లో సరైన ఆహారం అందించకపోవడంతో పలువురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో మృతి చెందడం, అనేకమంది విద్యార్థులు అస్వస్థత గురవడం దారుణం అన్నారు. రేవంత్ సర్కార్ లక్షల కోట్ల అప్పుచేసి ప్రజల నెత్తిన రుణభారం పెంచుతుందన్నారు. పత్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నామ్కే వాస్తే ప్రారంభించి రైతులను సమస్యలకు సుడిగుండంలో నెట్టిందన్నారు. బోనస్ ధాన్యముకు బోనస్ సరిగా ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఫైలు కదలాలంటే కమిషన్లు ఇవ్వాల్సిందేనని అవినీతి అక్రమాలకు పెట్టింది పేరుగా కాంగ్రెస్ పరిపాలన మరోసారి చరిత్రలో నిలుస్తుంది అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు ప్రజల పనుల కోసం కమిషన్ లు నొక్కుతున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలు వదిలేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటకోసారి ఢిల్లీకి వెళు_న్నారని ఎద్దేవా చేశారు.



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామ యాదవ సంఘం సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని యాదవసంఘ నాయకులు ప్రారంభించారు. ఈ శిభిరంలో 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ శ్రీకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... యాదవ సంఘ సభ్యులకు, స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా నిరంతర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు బోసు తిరుపతి, జై కొమురయ్య, మాదాసి శివ, బి సాయి శంకర్, ఎం రవీందర్, జి జగన్, కే తిరుపతి, మాదాసి రాజకుమార్, కటికి రెడ్డి హరీష్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగతనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగలు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించారు. ఈ ఘటనపై విచార చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



భారతదేశంలో వృద్ధుల జనాభా గణనీయంగా పెరుగుతోంది. అరవై ఏళ్లు దాటిన వారు 2021 నాటికి మొత్తం జనాభాలో 10.1 శాతం ఉండగా, 2036 నాటికి 15 శాతానికి, 2050 నాటికి 20.8 శాతానికి పెరుగుతుందని 'ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023' వెల్లడించింది. అయితే వృద్ధులకు తగినట్టు నగరాలు, గ్రామాల్లో వాతావరణం ఉండడం లేదు. నీరు, గాలి అంతా కలుషితమై చాలా సమస్య లను తెచ్చిపెడుతోంది. స్వల్ప, మధ్య ఆదాయ దేశాల్లోని ప్రజలు 89 శాతం కాలుష్యాన్ని భరిస్తున్నారు. కాలుష్య పీడిత ప్రాంతాల్లో వృద్ధుల బతుకు నరకయాతన అవుతోంది. నగరాలు, గ్రామిణ ప్రాంతాల్లో వాయు కాలుష్యంతో ఏటా 4.2 మిలియన్ల అకాల మరణాలు సంభవిస్తు న్నాయని 2019లో చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది. హృదయ, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ లకు కారణమయ్యే కాలుష్య సూక్ష్మకణాల బారిన పడడం వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయని అధ్యయనాల్లో నిర్ధారణ అయింది. 60 ఏళ్లు దాటిన వారిలో కాలుష్యం వల్ల వారి దైనందిన జీవన కార్యకలాపాలు సాగడం లేదని ఒక కొత్త అధ్యయనం వెల్లడించింది. అమెరికాలో సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు సగటున 15,411 మందిపై నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయి. అరవై ఏళ్లు పైబడిన వారిలో కనీసం 48 శాతం మంది కాలుష్యానికి గురి కావడం వల్ల రోజువారీ కార్యకలాపాలను నిర్వహించ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తేలింది. వాయు కాలుష్య ప్రభావాన్ని పరిశీలిస్తే పర్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం2.5, మరియు పిఎం 102.5) తోపాటు నైట్రొజన్ డయాక్సైడ్ (ఎన్ఒ2) అధిక సాంద్రతలు వృద్ధుల దైనందిన కార్యకలాపాలకు తీవ్ర రిస్కు కలిగించేవిగా ప్రభావం చూపిస్తున్నాయి. వాయు కాలుష్యం వల్ల వచ్చే ఇబ్బందులను వృద్ధుల్లో చాలా మంది అంతగా పట్టించుకోవడం లేదు. పిఎం2.5, పిఎం 10, నైట్రొజన్ డయాక్సైడ్ వంటి వాయు కాలుష్య రేణువులను పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో మంటపుట్టి ఆక్సీకరణ ఒత్తిడికి దారి తీస్తుంది. శరీర కండరాలు నీరసపడి పోతాయి. శ్వాసకోశ వ్యవస్థ మాత్రమే కాదు, శరీర వ్యవస్థ కూడా దెబ్బతింటుంది. 65 ఏళ్ల కన్నా ఎక్కువ వయసు ఉన్న వారు అవయవ పనితీరులో, రోగ నిరోధక స్థితిస్థాపకతలో సహజమైన క్షీణతను అనుభవిస్తున్నారు. ఈ వయసు వారు గుండె జబ్బు లు, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, మధుమేహం వంటి వ్యాధుల పీడితులై గడుపుతున్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్వహించిన లాంగిట్యూడినల్ ఏజింగ్‌స్టడీ ఆఫ్ ఇండియా 2021 నివేదిక భారత దేశం లోని వృద్ధాప్య జనాభా ఎదుర్కొంటున్న పరిస్థితులు బయటపెట్టింది. ఈ నివేదిక ప్రకారం 75 శాతం మంది వృద్ధులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు.. ఇంకా 24 శాతం మంది డైలీ లివింగ్ తెలిసినా, 70 శాతం మంది వృద్ధులు రోజువారీ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడుతున్నారు. 78 శాతం మంది ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేకుండా జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వృద్ధుల సంరక్షణ సేవలు అందించే ఎల్డర్ కేర్ స్టార్టప్ ( అంకుర పరిశ్రమ)లు తెరమీదికి వస్తున్నాయి. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి ఎదురైన తరువాత వృద్ధుల సంరక్షణ ఆయా కుటుంబాలకు ఒక సమస్యగా తయారైంది. అందువల్ల వృద్ధుల సంరక్షణ కేంద్రాలను ఆశ్రయించడం తప్పనిసరి అవుతోంది. ఈ సంరక్షణ కేంద్రాలన్నీ కేవలం సేవా సంస్థల్లా కాకుండా ఎంతో కొంత నగదు చెల్లింపుల ఆధారంగా పనిచేస్తుంటాయి. అయితే పేదలైన వృద్ధులకు ఈ ఎల్డర్ కేర్ స్టార్టప్‌ల నుంచి సాయం పొందడం సాధ్యం కాదు. ఎందుకంటే ఇవి ఒక విధంగా వాణిజ్యపరమైన సంస్థలు అయినందున ప్రతినెలా వారు ఛార్జీ చేసిన మేరకు డబ్బు వెచ్చించ వలసి వస్తుంది. ఆర్థికంగా స్థితిమంతులైన కుటుంబాలలో వృద్ధులను సంరక్షిం చడానికి ప్రయివేట్ రంగంలో అనేక స్టార్టప్(అంకుర పరిశ్రమ)లు ఉన్నాయి. పేషెంట్ కేర్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్‌వరకు సకల సౌకర్యాలు సమర్ధవంతంగా ఇవి అందజేయగలుగుతాయి.వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండి వృద్ధుల ఆరోగ్యభద్రతను నిర్వహిస్తుంటారు. పాశ్చాత్య దేశాల్లో ఒంటరి వారైన వృద్ధులకు ఈ స్టార్టప్ కేర్ సెంటర్ల ద్వారా సంరక్షణ అందించాలంటే నెలకు రూ.90,000 వరకు ఖర్చు చేయవలసి వస్తుంది. అలాగే వృద్ధులైన తల్లిదండ్రులకు సంరక్షణ కోసం నెలకు రూ.2 లక్షల వరకు భరించవలసి వస్తుంది. రానున్న 30 ఏళ్ల లో ఈ ఖర్చు అమాంతంగా పెరిగే అవకాశం ఉంది. మనదేశంలో వృద్ధుల సంరక్షణ కేంద్రాలు సేవా దృక్పథంతో నామమాత్రం గా నెలకు రూ.15,000 నుంచి 25,000 వరకు ఛార్జి చేస్తున్నాయి. అయినా ఆమేరకు కూడా చెల్లించలేని నిరుపేద వృద్ధులు దేశంలో చాలా మంది ఉన్నారు. సగటు భారతీయులకు ఈ సేవల ఖర్చు తగ్గించాలనుకోవడం ఒక సవాలే. వృద్ధుల సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురాడానికి ఆర్థిక అడ్డంకులను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# సెకండ్ ఇన్నింగ్స్ కు రెడీ అవుతున్న రోజా..



చెన్నై, : తెలుగు రాజకీయాల్లో నగరి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆర్కే రోజా అంటే ఫైర్.. ఫైర్ అంటే రోజా అన్నట్లు వ్యవహరించారు. ప్రత్యర్థులపై ఆమె చేసే విమర్శలు అంత ఘాటుగా ఉంటాయి. ఏ అంశంలోనైనా ప్రత్యర్థుల్ని ఏకిపారేయడం రోజా స్టైల్. నగరి నుంచి వరుసగా రెండుసార్లు గెలిచిన రోజా ఆ నియోజకవర్గం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గాలి భాను చేతిలో ఘోర ఓటమిని మూటగట్టుకున్నారు.మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో రోజా భర్త, సోదరుల పెత్తనం పెరిగిపోయిందన్న విమర్శలు వెల్లువెత్తినా ఆమె పట్టించుకోలేదు. చంద్రబాబు, లోకేష్, పవన్ లపై మితిమీరిన విమర్శలు, సొంత పార్టీలో వ్యతిరేక కుంపటి, మంత్రి అయ్యాక హంగు ఆర్భాటం, విలాసవంతమైన జీవితం, విదేశీ ప్రయాణాలు.. ఇవే రోజాకు ప్రస్తుతం శాపాలుగా మారాయి. ఆ ప్రభావంతో గత ఎన్నికలలో సూమారు 45 వేల ఓట్లతో ఓడిపోయారు. ఎన్నికల ఫలితాల తరువాత ఏపీఐసీసీ చైర్మన్ గా, మంత్రిగా రోజాల చేసిన అక్రమాలతో పాటు, నియోజకవర్గం జరిగినా అవినీతిపై విచారణ కోరుతూ పెద్ద ఎత్తున కూటమి నేతలు సిఐడి కు ఫిర్యాదు చేశారు.ఆ క్రమంలో ఆడుదాం ఆంధ్ర, నగరిలో భూ అక్రమాలు, టీటీడీ ఉద్యోగులకు ఇచ్చిన ఇంటి స్థలాలకు సంబంధించి కోట్ల రూపాయల అవినీతిపై సీఐడీ లోతుగా విచారణ జరుపుతుందట. ఆ ప్రభావంతో ఎన్నికల తరువాత అప్పుడప్పుడు తిరుపతి జిల్లాలో తళుక్కుమన్న రోజా గత కొంత కాలంగా అసలు ఇటు వైపు చూడటమే మానేశారు. ఆమె చెన్నై, హైదరాబాదుల్లోనే ఎక్కువగా ఉంటున్నారు.సీఐడీ విచారణలతో రాజకీయంగా ఇబ్బందులు తప్పదని ఫిక్స్ అయిన అమె ఇప్పుడు రూట్ మార్చినట్లు టాక్ నడిస్తోంది.రోజా ఓడిపోయాక గతంలోలా పెద్దగా వాయిస్ వినిపించడం లేదు. అప్పుడప్పుడు ఏఫీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎక్స్ వేదికగా మాత్రమే పోస్టులు పెడుతూ ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆ క్రమంలో రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి సంబంధించి రోజా పెట్టిన ట్వీట్‌పై నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఘాటుగా స్పందించారు. నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లుంది మీ యవ్వారం. ముందు ఆ ప్యాలెస్‌కు.. మీ బెంజ్ కారుకు ఉన్న సంబంధం ఏంటో బయట పెట్టండని భాను నిలదీయడం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారింది.రోజా బెంజికారు ఎపిసోడ్ వైరల్‌గా మారడంతో .. లేనిపోని తలనొప్పులు ఎందుకని రోజా ట్వీట్ లు పెట్టడం కూడా తగ్గించేశారు. పార్టీ ఆదేశిస్తే తప్ప తనుకు తానుగా బయటకు వచ్చి స్పందించడం మానేశారు. ట్వీట్లు సైతం పార్టీ పంపితే పెడుతూ సైలెంట్ గా ఉంటున్నారంట. ఈమధ్య షర్మిల సైతం రోజా పెడుతున్న పోస్టులు అమెవీ కాదని వైసీసీ సోషల్ మీడియా చేస్తున్న పనే అని ఆరోపించారు.ఏదేమైనా మున్నుందు దూకుడుగా వెళితే ఇబ్బందులు అని తెలిసే రోజా మౌనంగా ఉంటున్నారనే టాక్ వైసీపీలో నడుస్తోంది. అందుకే పొలిటికల్ హీట్ నుండి తప్పించుకోవడానికి సినిమాల వైపు చూస్తున్నారట రోజా.. తాను క్యారెక్టర్ రోల్స్ చేయడానికి రెడీ అంటూ తన టీమ్ ద్వారా టాలీవుడ్‌లోని పలువురు దర్శకులకు, తమిళ సినిమా నిర్మాతలకు సంకేతాలు పంపిస్తున్నారంట. నిజానికి రాజకీయాల వల్ల సినిమాలకి గుడ్ బై చెప్పారు కానీ ఒకప్పుడు క్యారెక్టర్ రోల్స్‌తో టాలీవుడ్‌లో, టీవీ షోల్లో రోజా బిజీగానే ఉన్నారు.2013లో ఆమె టాలీవుడ్‌కి గుడ్‌బై చెప్పారు. అప్పటి నుండి ఫుల్ టైమ్ రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. కానీ బుల్లితెరపై జబర్దస్త్, ఎక్స్‌ట్రా జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి షోలు, పలు ఫెస్టివల్ ఈవెంట్స్‌లో మాత్రం పాల్గొంటూ వచ్చారు .. మంత్రి పదవి వచ్చిన తర్వాత బుల్లితెరకి కూడా బైబై చెప్పేశారు. అయితే ఇటీవల జబర్దస్త్ కాకుండా ఎదైనా షోలో అవకాశం ఇస్తే చేస్తానని ఆమె ప్రకటించారు. మొన్నీమధ్య కేసీఆర్ అనే సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కి గెస్ట్‌గా రావడం, పుష్ప సినిమాను అద్భుతంగా ఉందంటూ పొగడటం లాంటివి స్క్రీన్‌పై రీఎంట్రీ ఇవ్వడానికే అంటున్నారు.అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో అమెకు అవకాశాలు ఎంత ఎవరకు వస్తాయో అనేది డౌటే అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. డిప్యూటీ సిఎంగా పవన్ ఉండటం, తాజాగా నాగబాబుకు మంత్రి గా అవకాశం రావడంతో.. చిరంజీవి నుండి పవన్ వరకు అందరి పైన తీవ్రస్థాయి విమర్శలు చేసిన రోజాకు సినిమా ఇండస్ట్రీ నుంచి ఏ మేరకు మద్దతు లభిస్తుంది అన్నది అనుమానంగానే మారింది .. మరి టాలీవుడ్‌లో తిరిగి మేకప్ వేసుకోవాలనుకుంటున్న రోజా కోరిక తీరకపోతే.. ఆమె తమిళ ఇండస్ట్రీకి షిఫ్ట్ అయిపోతారా? అన్నది ఆసక్తికరంగా మారింది.

# కేవైసీ పేరుతో మళ్లీ మోసాలు.. వృద్ధులే టార్గెట్



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:** సైబర్ నేరగాళు కేవైసీ పేరుతో మళ్లీ మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వృద్ధుడి బ్యాంకు ఖాతా నుంచి రూ.1.11 కోట్లు కొల్లగొట్టారు. బ్యాంకు ఖా తాలను అప్‌డేట్ చేసుకునేందుకు కేవైసీ పూర్తి చేయాలంటూ కేటుగాళ్లు వాట్సప్ ద్వారా లింకులు పంపుతున్నారని, వాటిని క్లిక్ చేసిన వెంటనే ఆయా ఖాతాదారుల వివరాలు, ఫొటోలు, ఐడీలు, ఓటీపీలు సేకరించడం ద్వారా బ్యాంకు ఖాతాలను క్లోనింగ్ చేసి డబ్బులు కొల్లగొడుతున్నారని పోలీసులు గుర్తించారు. ఇలాంటి కేటుగాళ్ల చేతిలో వృద్ధులు ఎక్కువగా మోసపోతున్నట్టు తెలుస్తున్నది. మోసం జరిగేది ఇలా.. కేవైసీ అనేది బ్యాంకులు, ఇతర సంస్థలు తమ కస్టమర్ల గుర్తింపును ధ్రువీకరించుకునే ప్రక్రియ. దీనిలోని లోపాలను ఆసరాగా చేసుకుని మోసగాళ్లు ప్రజలను మభ్యపెడతారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నవారితోపాటు ఇంటర్నెట్‌లో వెతుకుతున్నవారి వివరాలను తెలుసుకుని ఫలానా అప్లికేషన్ డౌన్‌లో డ్ చేసుకోవాలని సూచిస్తారు. అనంతరం వారికి ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారంతోపాటు బ్యాంకు ఖాతాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీల వివరాలు సేకరిస్తారు. వాటి ఆధారంగా డబ్బును కొల్లగొడతారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్

**రేట్ 66 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-2 పరీక్ష**

**పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్ (144సెక్షన్)అమలు**

**పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**



**గోదావరిఖని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:** టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ -2 పరీక్షల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి పెద్దపల్లి జోన్ పరిధిలోనీ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల పట్టణం లోని ఆర్బిహెచ్బి స్కూల్, ఎస్ ఆర్ ఆర్ జూనియర్ కళాశాల, వేంపల్లి, తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో 66 పరీక్ష కేంద్రాల వద్ద మరియు 15 రూట్స్ లలో 411 మంది సిబ్బంది మరియు అధికారులతో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం మరియు అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు కు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., గ్రూప్ 2 ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ -2 రవీందర్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టిపేట్ సీఐ నరేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హాజీపూర్ ఎస్ ఐ సురేష్ , తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సింగరేణిలో ఉన్న పెండింగ్ ఉద్యోగాలను పరిష్కరించాలి



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:** సింగరేణి కంపెనీలో పెండింగ్లో ఉన్న విజిలెన్స్ డిపెండెంట్ ఉద్యోగాలు పరిష్కరించాలి కేంద్రమంత్రి బొగ్గు గని శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకుపోతాం అని రామగిరి మండలం సెంటనరి కాలనీలో బిజెపి అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణిలో పెండింగ్లో ఉన్న విజిలెన్స్ కేసులో పరిష్కరించాలని లేనిపక్షంలో వీరందరిని తీసుకుని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని కొన్ని సంవత్సరాలుగా కార్మిక కుటుంబాలు రోడ్డు మీద పడుతున్న కూడా సింగరేణి కంపెనీ వీరుని పట్టించుకోకపోవడం బాధాకరం గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగాలు లేక కుటుంబాలు రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితికి వచ్చాయి అయినా కూడా సింగరేణి అధికారులు కార్మికుల గోడు వినడం లేదు కుమారుని కు లేక అల్లుడికో కూతురుకు ఉద్యోగమిద్దామనుకొని మెడికల్ అన్ ఫిట్ అయిన తర్వాత కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం ఇవ్వమంటే సింగరేణి కంపెనీ మీ పేర్లు తప్పు ఉన్నాయని మీ కులాలు వేరు ఉన్నాయని వారిని ఇబ్బంది చేస్తూ ఉద్యోగం ఇవ్వడం లేదు మరియు లేనిపక్షంలో 25 లక్షల రూపాయలు కూడా ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అధికారుల తీరు మారడం లేదు గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విజిలెన్స్ కేసులో పరిష్కరించాలని చెప్పినా కూడా వాళు మాట వినలేదు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐ ఎన్ టి సి నాయకులు కూడా ఈ యొక్క సమస్యను పరిష్కరించడం లేదు వీరి సమస్యను పరిష్కరించకపోతే విజిలెన్స్ కేసులో ఉన్న కార్మిక కుటుంబ సభ్యులందరిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దగ్గరకు తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలాగా చూస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బిజెపి మొలుమూరి శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ కందుల రమేష్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



రోజూ ఉదయం నిద్ర లేవగానే చాలా మంది తమ రోజును టీ లేదా కాఫీతో ప్రారంభిస్తారు. ఉదయం టీ లేదా కాఫీ తాగనిదే కొందరికి తృప్తి అనిపించదు. అవి తాగాకే తమ పనులను మొదలు పెడతారు. అయితే ఇలా ఉదయం పరగడుపునే టీ లేదా కాఫీ తాగడం అంత శ్రేయస్కరం కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. టీ, కాఫీలకు బదులుగా హెర్బల్ టీలను తాగితే మంచిదని వారు సూచిస్తున్నారు. ఇక మనకు అందుబాటులో ఉండే అనేక రకాల హెర్బల్ టీలలో జామ ఆకుల టీ కూడా ఒకటి. చాలా మంది ఇళ్లలో జామ చెట్లు ఉంటాయి. వీటి నుంచి లేత ఆకులను కోసి వాటిని నీటిలో వేసి మరిగించి ఆ నీటిని వడకట్టి తాగవచ్చు. లేదా మార్కెట్‌లో జామ ఆకుల టీ పొడి ప్యాకెట్లు కూడా లభిస్తాయి. వాటితోనూ ఈ టీని తయారు చేసి తాగవచ్చు. ఈ టీని సేవించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**సీజనల్ వ్యాధులకు చెక్..:** జామ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసే టీని సేవించడం వల్ల మన శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నశిస్తాయి. దీంతో కణాలు దెబ్బ తినకుండా ఉంటాయి. ఫలితంగా క్యాన్సర్, ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో చర్మంలో కాంతి పెరుగుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. చర్మం ఎప్పటికీ యవ్వనంగా కనిపిస్తుంది. జామ ఆకులతో తయారు చేసే టీని సేవించడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ సైతం అదుపులోకి వస్తాయి. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి జామ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. దీని వల్ల షుగర్ కంట్రోల్ అవుతుంది.

**అధిక బరువు తగ్గుతారు..:** జామ ఆకులతో టీ తయారు చేసి ఉదయం తాగడం వల్ల రోజంతా శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్న వారికి జామ ఆకులు ఎంతగానో మేలు చేస్తాయి. జామ ఆకులతో టీ తయారు చేసి తాగడం వల్ల కడుపు ఉబ్బరం, అసిడిటీ, అజీర్ణం వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా జామ ఆకుల టీ మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే ఈ టీని రోజుకు ఒక కప్పు తాగినా చాలు ఎన్నో లాభాలను పొందవచ్చు.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: ఫార్మా విలేజ్‌ల ప్రతిపాదనపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెనక్కు తగ్గింది. ఫార్మా అనగానే ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో పునరాలోచనలో పడింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల ప్రాంతంలో సిద్ధం చేసిన ఫార్మాసిటీలోనే జనరల్ ఇంజినీరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని, అనంతరం అక్కడే ఫార్మా విలేజ్‌ను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయానికి వచ్చినట్టు పారిశ్రామిక వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఫార్మాసిటీకి బదులుగా రాష్ట్రం నలువైపులా 10 ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన కాంగ్రెస్ సర్కారు.. తొలుత వికారాబాద్, జహీరాబాద్ ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీచేసిన విషయం విదితమే. కానీ, ఆ జిల్లాలోని లగచర్లలో ఫార్మా విలేజ్ భూసేకరణపై ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవడంతో రావడంతో ప్రభుత్వం వెనక్కు తగ్గింది. అక్కడ ఫార్మా విలేజ్ స్థానంలో ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. జహీరాబాద్‌లో సైతం ఫార్మా విలేజ్ పట్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో అక్కడ లగచర్ల రైతుల తిరు గుబాటు తరహా ఘటనలు తలెత్తకుండా చూసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. భూసేకరణ కోసం బలప్రయోగానికి దిగితే అక్కడ కూడా ప్రజలు తిరగబడే అవకాశం ఉన్నదని ప్రభుత్వానికి నివేదించినట్టు సమాచారం. దీంతో ప్రజావ్యతిరేకతను మరింత పెంచుకోవడం కంటే ఉన్న అవకాశాలను వినియోగించుకోవడమే ఉత్తమమని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.తొలుత కాలుష్యం లేని పరిశ్రమలకు అనుమతి: ఫార్మాసిటీ స్థానంలో జనరల్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు టీజీఐఐసీ ఇప్పటికే లేఅవుట్‌ను కూడా సిద్ధం చేసింది. అక్కడ ముందుగా ఫార్మా పరిశ్రమలను కాకుండా సాధారణ పరిశ్రమలతోపాటు కాలుష్యానికి ఆస్కారంలేని ఔషధ కంపెనీలను అనుమతించాలని నిశ్చయించినట్టు తెలిసింది. ఔషధ పరిశ్రమలో ఫార్ములేషన్లు, బల్క్‌డ్రగ్స్ తయారీ విభాగాలు ఎంతో కీలకమైనవి. ఇవి కాలుష్యాన్ని సృష్టించేవి కావడంతో తొలుత రసాయనాల శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాలని, ఆ తర్వాతే ఔషధ పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్టు సమాచారం. ఇలా చేస్తే రద్దయిన ఫార్మాసిటీ మళ్లీ మనుగడలోకి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పవచ్చు.

# రేగు పండ్లను తింటే ఇన్ని లాభాలా.. ఎవరూ చెప్పనేలేదే..!



చలికాలం మొదలైందంటే చాలు మనకు రేగు పండ్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి. రహదారుల పక్కన బండ్లపై రేగు పండ్లను ఎక్కువగా విక్రయిస్తుంటారు. వీటినే జుజుబి పండ్లని కూడా అంటారు. ఈ పండ్లు కాయలుగా ఉన్నప్పుడు వగరుగా ఉంటాయి. అదే పండితే మాత్రం తియ్యగా ఎంతో రుచిగా ఉంటాయి. ఈ చెట్లు 5 నుంచి 7 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతాయి. ఆసియాలోని అనేక ప్రాంతాల్లో ఈ చెట్లు పెరుగుతాయి. వీటినే ఇండియన్ డేట్స్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్లను ఈ సీజన్‌లో తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. రేగు పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక సీజనల్‌గా లభించే రేగు పండ్లను తినడం వల్ల మనం అనేక లాభాలను పొందవచ్చు. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పండ్లను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు కూడా వీటిల్లో సమృద్ధిగానే ఉంటాయి. ఇవి బరువును తగ్గించడంలో సహాయం చేస్తాయి.

**షుగర్ తగ్గుతుంది, నిద్ర పడుతుంది..:** రేగు పండ్లను తినడం వల్ల క్యాలరీలు తక్కువగా లభిస్తాయి. పైగా వీటిల్లో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో అధిక బరువును తగ్గించుకోవడం తేలికవుతుంది. అలాగే షుగర్ ఉన్నవారు ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి రేగు పండ్లు ఎంతో మేలు చేస్తాయి. డయాబెటిస్‌ను నియంత్రించుకునేందుకు దోహదపడతాయి. రేగు పండ్లను తినడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. పొట్ట దగ్గరి కొవ్వు తగ్గి ఆరోగ్యంగా ఉంటారు. ఈ పండ్లలో న్యూరో ప్రొటెక్టివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇవి నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో ఆందోళన, కంగారు వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత కలుగుతుంది. దీంతో నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది.

**గుండె ఆరోగ్యానికి, ఇన్‌ఫెక్షన్లు తగ్గేందుకు..:** రేగు పండ్లలో ఉండే యాంటీ డిప్రెసెంట్ గుణాలు ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. దీంతో మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అలాగే వీటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్తేజంగా ఉంటారు. ఈ పండ్లలో నైట్రిక్ ఆక్సైడ్ ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే హైబీపీ తగ్గుతుంది. ఈ పండ్లలో ఉండే పొటాషియం రక్త నాళాలను వెడల్పుగా చేసి రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. రేగు పండ్లలో బీటులినిక్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. దీంతోపాటు యాంటీ బ్యాక్టీరియల్ ఏజెంట్‌గా కూడా పనిచేస్తుంది. దీని వల్ల బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి.

**మలబద్దకం, అలర్జీలకు..:** రేగు పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది బీటులినిక్ యాసిడ్‌కు సహాయం చేస్తుంది. దీంతో శరీరంలో గ్లూటాథియోన్ స్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. రేగు పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది తీవ్రమైన మలబద్ధకాన్ని సైతం తగ్గిస్తుంది. దీంతో రోజూ సుఖ విరేచనం అవుతుంది. అలాగే రేగు పండ్లను మరీ అధికంగా తింటే మాత్రం వేడి చేస్తుంది. అలాగే విరేచనాలు అయ్యే అవకాశాలు కూడా ఉంటాయి. కనుక వీటిని రోజూ గుప్పెడు మోతాదులో తింటే మంచిది. ఇక ఈ పండ్లను తినడం వల్ల బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ లభిస్తుంది. ఇది దగ్గు, జలుబు నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. రేగు పండ్లలో యాంటీ అల్లెర్జిక్ గుణాలు ఉంటాయి. ఈ పండ్లను తింటే అలర్జీల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది యాంటీ హిస్టామైన్ గా పనిచేస్తుంది. కనుక అన్ని రకాల అలర్జీలు తగ్గుతాయి. ఇలా రేగు పండ్లను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కాబట్టి ఈ సీజన్‌లో వీటిని మిస్ చేసుకోకుండా తినండి.

# కండరాలు, ఎముకలు బలంగా ఉండాలంటే వీటిని తినాలి..!



మనం ఆరోగ్యంగా, దృఢంగా ఉండేందుకు గాను కండరాలు, ఎముకలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇవి దృఢంగా ఉంటే మనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రావు. అలాగే మనం రోజంతా చురుగ్గా పనిచేస్తాం. యాక్టివ్‌గా ఉంటాం. మన సామర్థ్యం కూడా ఎక్కువగా ఉంటుంది. కనుక కండరాలు, ఎముకలను దృఢంగా ఉంచుకోవడం తప్పనిసరి. అయితే ఇవి దృఢంగా ఉండేందుకు గాను కేవలం వ్యాయామం చేస్తే సరిపోదు. మన ఆహారంలో పలు ఫుడ్స్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. వీటి వల్ల కండరాలు, ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇక ఆ ఫుడ్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మాంసాహారం తినడం వల్ల కండరాల్లో బలం పెరుగుతుంది. వీటితోపాటు ప్రతి రోజూ ఒక కోడిగుడ్డును తిన్నా కండరాలు నిర్మాణమవుతాయి. అలాగే పాల ఉత్పత్తులు ఏవి తీసుకున్నా కూడా కండరాల బలం పెరుగుతుంది.

**బీన్స్, పాలు, పెరుగు..:** బీన్స్‌ను తినడం అలవాటు చేసుకుంటే కండరాలు, ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుకోవచ్చు. సాల్మన్ లాంటి చేపలను తింటే కండరాల పుష్టి పెరుగుతుంది. ఎముకలు గట్టి పడాలంటే క్యాల్షియంతోపాటు విటమిన్ డి ఉండే ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంఆ పాలను తప్పనిసరిగా తీసుకోవాలి. పాలలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. అలాగే పెరుగులోనూ క్యాల్షియం ఎక్కువగానే ఉంటుంది. అందువల్ల రోజూ పాలు లేదా పెరుగును ఆహారంలో భాగం చేసుకుంటే ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా ఎదిగే పిల్లలకు బలం కోసం ఈ రెండింటినీ రోజూ ఇవ్వాలి.

**కొత్తిమీర, నారింజ రసం..:** కొత్తిమీర, నారింజ రసంలో కూడా క్యాల్షియం అధికంగానే ఉంటుంది. ముఖ్యంగా చేపలను తింటే క్యాల్షియంతోపాటు విటమిన్ డి కూడా పొందవచ్చు. దీని వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. బ్రొకలి, గింజలు, బాదంపప్పు, జీడిపప్పు, పిస్తాలను తీసుకున్నా క్యాల్షియం, విటమిన్ డి లభిస్తాయి. ఇవి ఎముకలకు ఎంతో బలాన్నిస్తాయి. విటమిన్ సి, ఫాస్ఫరస్ ఉండే అరటి పండ్లను తింటే తక్షణమే శక్తి లభిస్తుంది. ముఖ్యంగా అరటి పండ్లు ఎముకల గట్టితనానికి ఉపయోగపడతాయి. ఈ పండ్లలో ఉండే విటమిన్ బి6 ఎముకల దృఢత్వానికి ఉపయోగపడే పలు ఎంజైమ్‌లను ఉత్పత్తి చేస్తుంది. కనుక అరటి పండ్లను తరచూ తింటున్నా కూడా దృఢంగా, ఆరోగ్యంగా ఉండవచ్చు.

**వ్యాయామం..:** కండరాలు, ఎముకలు దృఢంగా ఉండాలంటే ఆహారం ఎంత ముఖ్యమో వ్యాయామం కూడా అంతే ముఖ్యం. కండరాలు, ఎముకల దృఢత్వానికి ఆహారం తీసుకునే వారు కచ్చితంగా వ్యాయామం చేయాల్సి ఉంటుంది. లేదంటే బరువు పెరుగుతారు. కనుక వ్యాయామం తప్పనిసరి. అలాగే రోజుకు తగినన్ని గంటలపాటు నిద్రించాల్సి ఉంటుంది. నిద్ర తక్కువ అయినా కూడా బరువు పెరిగిపోతారు. కాబట్టి రోజుకు కనీసం 6 నుంచి 8 గంటల నిద్ర ఉండేలా ప్లాన్ చేసుకోవాలి.

**చీజ్, నువ్వులు, అవిసెలు..:** ఇక క్యాల్షియం అధికంగా ఉండే ఆహారాల్లో చీజ్ కూడా ఒకటి. అయితే దీన్ని తింటే కచ్చితంగా వ్యాయామం చేయాల్సి ఉంటుంది. లేదంటే బరువు పెరుగుతారు. అలాగే క్యాల్షియం కోసం నువ్వులు, అవిసె గింజలను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇవి శరీర నిర్మాణానికి, కండరాల పనితీరుకు ఎంతో దోహదపడతాయి.

వీటితోపాటు పుట్టగొడుగులను కూడా ఆహారంలో భాగం చేసుకుంటే క్యాల్షియం, ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలను నిర్మించడంతోపాటు ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల కండరాలను, ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాగే పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

# ఈ ఎలుకలు డ్యామ్ కట్టేస్తాయి!



ఇదిగో ఇక్కడ కనిపిస్తుందే ఆ డ్యామ్ కట్టేసరికి తలప్రాణం తోకకి వచ్చిందనుకో%% అన్నది తోకను నిమురుకుంటూ ఓ పెద్ద ఎలుక. ముఖ్యంగా పిల్లర్ల కోసం ఆ పెద్ద దుంగలు నరికే సరికి.. సారీ కొరికే సరికి దుంప తెగిందనుకో అంది మరో మధ్య వయసు నారింజ పండ్ల ఎలుక. ఏదేమైనా అందరం కట్టగట్టుకొని ఆనకట్ట కట్టడం భలే ఆనందం అబ్బా.. ఇంక మన ఇండ్లకు ఏ కాలమైనా సమస్యే లేదు అంది ఓ చిట్టి ఎలుక.

ఇదేం కార్టూన్ సినిమా కథ కాదండీ. నిజంగానే ఈ ఎలుకలు సమష్టిగా పనిచేసి నదుల దగ్గర డ్యామ్‌లు కడతాయి. జీవావరణ ఇంజినీర్లుగా వీటికి పేరుంది. ఇంతకీ ఇవి ఎందుకిలా చేస్తాయి. ఇక్కడి చిత్రాల్లో కనిపిస్తున్న ఎలుకలను బీవర్‌లుగా పిలుస్తారు. అమెరికాతో పాటు, యురేషియా ప్రాంతంలో అంటే ఉత్తరార్ధగోళంలో ఎక్కువగా నివసించే వీటి నైపుణ్యాలు అచ్చెరువొందిస్తాయి. పారే నదులు, నదీ పాయలు, సెలయేళ్లలో ఇవి నివసిస్తాయి. డోమ్‌ల ఆకృతిలో ఉండే వీటి ఇండ్లను నిర్మించుకోవడం కోసం తామే ఆ ధారలో ఓ చోట మడుగులను ఏర్పాటు చేసుకొంటాయి. అందుకోసం నదీ ప్రవాహ వేగాన్ని తగ్గించేందుకు ముందుగా నీటి ప్రవాహం అంచున ఉన్న పెద్దచెట్లను తన బలమైన నారింజ రంగు పండ్లతో కొరికి నేల కూలుస్తాయి. ఇవి తమ పళ్లతో 148 అడుగుల ఎత్తు, 45 అంగుళాల చుట్టుకొలత కలిగిన పెద్ద చెట్లను సైతం పడేసినట్టు రికార్డులున్నాయి. వీటి పళ్లలో ఇనుము ఎక్కువగా ఉండటం వల్ల వీటికా రంగు వస్తుందట. ఆ తర్వాత అన్నీ కలిసి ఆ దుంగలను నీటి ప్రవాహం వైపు నెట్టుకొస్తాయి. దుంగలు నిలబడటానికి తమ రెండు చేతులతో గుండ్రాళ్లు, మట్టిని పోగుచేసి ఒక దగ్గరికి తెస్తాయి. అవన్నీ కుదురుకుని నీటి ప్రవాహం నెమ్మదించాక చెట్ల కొమ్మలు,



గులక రాళ్లు, ఇసుక, పుల్లలు, గడ్డి ఇలా అన్నింటినీ వేస్తూ ఒక ఆనకట్టను నిర్మిస్తాయి. దీంతో ఆ భాగం ఇండ్లు కట్టుకోవడానికి అనుకూలంగా మారుతుంది. ఇందులో పుల్లలు, రాళ్లూ ఏరుకొచ్చి బోర్లించిన గూడులా తమ ఇండ్లను కట్టుకుంటాయి. తినడానికి, ఉండటానికి, చలికాలం ఆహారం నిల్వ చేసుకునేందుకు వీలుగా విడివిడి భాగాలుగా నిర్మించుకుంటాయి. వీటి ద్వారాలు మాత్రం నీటిలోపలి నుంచి వెళ్లగలిగేలా మాత్రమే ఉంటాయి. అంటే నేల మీది వీటి శత్రువుల నుంచి తప్పించుకోవడానికన్నమాట. ఇక, ఇలా ఆనకట్ట కట్టి నీటి కొలను ఏర్పరచుకోవడం వల్ల నీటి మట్టం నియంత్రణలో ఉంటుంది. దాంతో గడ్డకట్టే చలిలోనూ అడుగున నీరు ఉండి వీటి రాకపోకలకు ఇబ్బంది ఉండదు. ఇవి ఇలా ఆనకట్ట కట్టడం వల్ల ఆ ప్రాంతంలో చేపలు, కప్పలు, పురుగులతో చక్కటి జీవావరణ వ్యవస్థ కూడా ఏర్పడుతుందట. చలికాలం ముందు డ్యామ్ మెయింటెనెన్స్ పనులను చేసుకుంటాయట బీవర్లు. ప్రకృతిలో ఎన్ని వింతలో కదూ!



హైదరాబాద్, డిసెంబర్ 16,: తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తన మార్క్ చూపించారు. మార్పు అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పాలనా విధానంలో ఎన్నో మార్పులు తెచ్చారు. మొదటగా సీఎం రేవంత్ హైడ్రా ప్రవేశ పెట్టి అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టించారు. పేద ధనిక అనే తారతమ్యం లేకుండా అందరినీ ఒకేలా చూశారు. హైడ్రా పేరుతో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ హైడ్రా బాధితుల్లో సినీ ఇండస్ట్రీ నుంచి అక్కినేని నాగార్జున ఒకరు. మొదట్లోనే హైడ్రా పేరుతో నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్‌ను నేలమట్టం చేసి సంచలనం సృష్టించారు. మాదాపూర్ లోని ఒక చెరువును కబ్జా చేసి నాగార్జున ఎన్ కన్వెన్షన్ అక్రమంగా నిర్మించారని హైడ్రా అధికారులు గుర్తించారు. దీంతో బుల్డోజర్‌ను మొదటిగా నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ పైకి పంపించి దాన్ని నేలమట్టం చేశారు. దీంతో నాగార్జున కోర్టు మెట్లు ఎక్కినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను కొందరు సమర్థించారు. సీఎం అంటే ఇలానే ఉండాలి అంటూ పొగడ్తలు కురిపించారు. ఇక హైడ్రాతో షాక్ తిన్న నాగార్జునకు కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు అక్కినేని కుటుంబంలో నిద్రలేని రాత్రులకు కారణం అయ్యాయి.

అక్కినేని ఫ్యామిలీపై మంత్రి సురేఖ సంచలన ఆరోపణలు

నాగ చైతన్య - సమంత విడిపోవడానికి కేటీఆరే కారణం అంటూ మంత్రి సురేఖ చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. గతంలో కేటీఆర్-నాగార్జున మధ్య ఒక డీలింగ్ కుదిరిందన్నారు. ఎన్ కన్వెన్షన్ జోలికి రాకుండా ఉండాలంటే సమంతను తన దగ్గరకు పంపాలని కేటీఆర్ నాగార్జునతో చెప్పారని సంచలన ఆరోపణలు చేశారు. ఖండించారు. వెంటనే మంత్రి సురేఖ క్షమాపణలు చెప్పాలంటూ పలువురు డిమాండ్ చేశారు.

కోర్టుకు నాగార్జున: దీంతో సమంతకు.. మంత్రి సురేఖ క్షమాపణలు చెప్పింది. మరోవైపు నాగార్జు, కేటీఆర్ వేరు వేరుగా ఆమెపై పరువునష్టం దావా వేశారు. ఒక మంత్రి స్థాయిలో ఉండి సురేఖ తన ఫ్యామిలీపై తీవ్ర ఆరోపణలు చేశారని నాగార్జున కోర్టులో ఆవేదన చెందారు. సమాజంలో తమ ఫ్యామిలీకి ఎంతో పరువు ప్రతిష్ట ఉందన్నారు. ఆమె వ్యాఖ్యలతో వాటికి భంగం కలిగిందని భావోద్వేగానికి గురయ్యారు. దీంతో కోర్టు ఆమెకు వార్నింగ్ ఇచ్చింది. ఇంకెప్పుడూ ఇలాంటి ఆరోపణలు చేయరాదని కోర్టు పేర్కొంది. మరోవైపు సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆమె ఆరోపణల వీడియోలు డిలీట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీని అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఇండస్ట్రీలోని స్టార్ హీరో సినిమాకు భారీ షాక్ ఇచ్చింది. జూ. ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమాకు ఊహించని దెబ్బ కొట్టింది. ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ ఊహించని రీతిలో రద్దయింది. ముందుగా ఈ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు పర్మిషన్ కోరితే ప్రభుత్వం నిరాకరించింది. దీంతో హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ఈవెంట్ నిర్వహించగా జనం భారీగా తరలి రావడంతో హోటల్ అద్దాలు ధ్వంసం అయ్యాయి. పోలీసులు తారక్ ఫ్యాన్స్‌పై లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో ప్రభుత్వం తీరుపై ఎన్టీఆర్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా ప్రీమియర్స్‌లో భారీ ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ప్రీమియర్ చూసేందుకు బన్నీ రావడంతో ఫ్యాన్స్ అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో తొక్కిసలాట విధించింది. దీంతో బన్నీని చంచల్ గూడ జైలుకు తరలించారు. అదే సమయంలో హైకోర్టు ఈ కేసును విచారించి బన్నీకి 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఇక ఇలా వెళ్లి అలా వచ్చేస్తాడనుకున్న బన్నీకి అక్కడ కూడా షాక్ తగిలింది. కోర్టు ఆదేశాలు తమకు ఇంకా అందలేదని జైలు అధికారులు రాత్రంతా బన్నీని జైల్లోనే పెట్టారు. ఇది మరింత సంచలనం అయింది. రాత్రంతా బన్నీ జైల్లో కిందనే పడుకున్నడని వార్తలు వచ్చాయి. మరుసటి రోజు బన్నీ బయటకొచ్చాడు.

బాలకృష్ణకు రేవంత్ సర్కార్ షాక్: సీఎం రేవంత్ రెడ్డి నెక్ట్స్ టార్గెట్ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. రోడ్డు విస్తరణలో భాగంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ సమీపంలో ఉన్న బాలయ్య నివాసానికి ముంపు పొంచి ఉంది. ఫిల్మ్‌నగర్ రోడ్ నంబర్ 45లోని బాలకృష్ణ ఇంటికి 6 అడుగుల మేర జీహెచ్‌ఎంసీ అధికారులు మార్కింగ్ వేశారు. దీంతో బాలయ్య ఇంటికి సంబంధించి ఉఊఓఅ అధికారులు 6 అడుగుల మేర నేలమట్టం చేయనున్నారన్న ప్రచారం జోరుగా సగుతోంది. బాలకృష్ణ - సీఎం రేవంత్ రెడ్డి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఈ ఏడాది హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి 24వ వార్షికోత్సవానికి సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో సీఎం కాకముందు ఓ సినిమా ఫంక్షన్లోనూ బాలయ్యపై రేవంత్ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ నేపథ్యంలో బాలయ్య విషయంలో రేవంత్ సర్కార్ వ్యవహారం ఎలా ఉండబోతుందనే అంశంపై జోరుగా చర్చ సాగుతోంది.



కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: రోడ్లపై పోకిరీలు వేధిస్తే నేరుగా షి టీంకు ఫోన్ చేయాలి అని ఇన్చార్జి స్నేహలత అన్నారు. సోమవారంరామగుండం సి.పి ఆదేశాల మేరకు, సుల్తానాబాద్ లోని వివేకానంద హై స్కూల్ మరియు కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఏ ఎస్ ఐ మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ సభ్యురాలు స్నేహలత మరియు కరెస్పాండంట్ రవీందర్, ప్రిన్సిపాల్ సాయి కిరణ్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

## భోగివరకు ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు

**తిరుమల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16:** ఆలయాల్లో ధనుర్మాసం ప్రారంబం అయ్యింది. ప్రతిరోజూ వైష్నవాలయాల్లో గోదాదేవి పాశు రాలు పఠిస్తారు. వణికిస్తున్న చలిలో ప్రజలంతా ఉదయాన్నే లేచి తలస్నానమాచరించి ధనుర్మాస పూజలు ప్రారంభించారు. వైష్ణవాలయాల్లో పాశురాలు జపించి గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాసం భోగి పండగ వరకు ఉంటుంది. రోజూ గోదాదేవికి భక్తులు పూజలు చేస్తారు. ఆఖరి రోజున అంటే భోగి పండగ నాడు గోదాశ్రీరంగనాథుల కల్యాణం నిర్వహించి పూజను ముగిస్తారు. మధ్యలో వచ్చే ముక్కోటి ఏకాదశి నాడు ఉపవాస దీక్షలు చేస్తారు. అది ఈసారి డిసెంబల్ 26న వచ్చింది.సంక్రాంతి వేడుకలు ప్రారంభానికి సూచికగా ధనుర్మాసనం ప్రారంభం రోజునే నెల గంట మోగుతుంది. ఇవాళ్టి నుంచే గ్రామాల్లో హరిదాసుల కీర్తనలు వినిపిస్తాయి. డూడూ బసవన్న విన్యాసాలు కనిపిస్తాయి. ఇంటి ముంగిట రంగవల్లులు దర్శనమిస్తాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే వరకు కాలాన్ని ధనుర్మాసంగా చెబుతారు. ఈ టైంలో సూర్యుడు ధనుస్సులోకి ప్రవేశిస్తాడు దాన్ని సూచించేలా ఆలయాల్లో గంటను మోగిస్తారు. దీన్నే నెల గంట అంటారు. అప్పటి నుంచి ప్రతి రోజూ వైష్ణవ ఆలయాల్లో వేకువ జామున 4గంటల నుంచి పూజలు చేస్తారు. తిరుమలలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. యాదగిరిగుట్ట ఆలయంలో ఉదయం నుంచి 30 రోజుల పాటు ఉదయం 5 గంటలకు తిరుప్పావై నిర్వహిస్తారు. జనవరి 13న గోదా కళ్యాణం, 14 న ఒడిబియ్యం కార్యక్రమంతో జరగుతుంది.

తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏడాది పొడవునా సుప్రభాత సేవను తెల్లవారుజామున సమర్పించినప్పటికీ ఈ నెల రోజుల పాటు మాత్రం సుప్రభాతం కాకుండా తిరుప్పావై పారాయణం చేస్తారు. తనను తాను ద్వాపర యుగానికి చెందిన శ్రీదేవి చిన్న విగ్రహం పక్కనే ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి వక్షస్థలంపై ధనుర్మాసం చివరి వరకు బంగారు చిలుకను అలంకరిస్తారు. తిరుప్పావై పూర్తిగా ఏకాంతంగా పఠిస్తారు. ధనుర్మాస సమయంలో భగవంతుడికి సహస్ర నామార్చన కోసం పవిత్రమైన తులసికి బదులుగా బిల్వ ఆకులను ఉపయోగిస్తారు. పవిత్ర ధనుర్మాసాన్ని జనవరి 13వ తేదీ వరకు తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 232 కేంద్రాల్లో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసింది. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేశారు. భాగవతం దశమ స్కందంలో చెప్పినట్టు 12 మంది ఆళ్వారులలో ఒకరైన శ్రీ గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశం సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని చెబుతారు. ఈ వ్రతం ఎలా చేయాలనే విషయాన్ని శ్రీ గోదాదేవి 30 పాశురాలతో కూడిన తిరుప్పావై దివ్యప్రబంధాన్ని లోకానికి అందించారు. భగవంతునికి సేవ చేయడమే ఈ తిరుప్పావై సారాంశం. ఈ వ్రతం ఒకరు చేయడం కంటే అందరినీ కలుపుకుని చేస్తే ఫలితం ఉంటుందని పండితులు చెబుతారు . ఈ సంప్రదాయం ప్రకారం దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాల్లో తిరుప్పావై శాత్తు మొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# గోవాకు తగ్గుతున్న పర్యాటకం




పానాజీ, : భారత్ ఎన్నో అందమైన ప్రదేశాలకు, సహజ సిద్ధమైన అందాలకు నిలయం. ప్రకృతి ప్రేమికులను ఆకర్షించే దట్టమైన అడవులు ఉన్నాయి. చారిత్రక ప్రదేశాలు ఉన్నాయి. ఆధ్యాత్మిక క్షేత్రాలకు అయితే కొదువ లేదు. ఇక బీచ్‌లు దేశంలో అనేకం ఉన్నాయి. అయితే గోవా బీచ్‌లు ఇక్కడ చాలా ప్రత్యేకం. ఇక్కడికి దేశంతోపాటు విదేశాల నుంచి కూడా టూరిస్టులు వస్తుంటారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి టూరిసమే ప్రధాన ఆదాయ వనరుగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా టూరిజం అభివృద్ధికి, పర్యాటకుల రక్షణకు అనేక చర్యలు తీసుకుంటున్నాయి. దీంతో విదేశీ పర్యాటకులను కూడా గోవా ఆకర్షిస్తోంది. ఏటా లక్షల మంది ఇక్కడి బీచ్‌లకు వస్తుంటారు. అయితే ఇటీవల గోవాకు వచ్చే పర్యాటకులు తగ్గుతున్నారు. దేశీయ పర్యాటకులతోపాటు విదేశీ పర్యాటకుల సంఖ్య తగ్గుతోంది.గోవా రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు ఐదేళ్లుగా తగ్గిపోతున్నారు. 2019లో గోవాకు రికార్డుస్థాయిలో 85 లక్ష మంది వచ్చారు. 2023 నాటికి ఆ సంఖ్య 15 లక్షలకు పడిపోయింది. ఈ లెక్క ప్రకారం 75 శాతానికిపైగా టూరిస్టులు తగ్గిపోయారు. కరోనా కారణంగా 2020లో కేవలం 2 లక్షల మంది, 2021లో 5 లక్షల మంది, 2022లో 12 లక్షల మంది మాత్రమే వచ్చారు. రష్యా, బ్రిటన్ నుంచి ఎక్కువగా టూరిస్టులు వచ్చేవారు. వారంతా ఇప్పుడు శ్రీలంకకు వెళ్తున్నారు.ఇక భారతీయ టూరిస్టులు ఎక్కువగా థాయ్‌లాండ్, మలేషియా వెళ్తున్నారు. దేశంలోని పర్యాటక ప్రదేశాలను చూడడం కన్నా ఫారిన్ వెళ్లడం మేలని భావిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. విమాన చార్జీలు తక్కువగా ఉండడం, వివిధ సంస్థలు ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తుండడం, గోవా వెళ్తే అయ్యే ఖర్చులతో పోలిస్తే.. విదేశీలకు వెళ్తే అయ్యే ఖర్చు దాదాపు సమానంగా ఉండడంతో చాలా మంది, ముఖ్యంగా వయుత ఫారిన్ ట్రిప్‌కే మొగ్గురూపుతున్నారు.ఇక ఏటా గోవాకు వచ్చే ఫారిన్ టూరిస్టులు కూడా తగ్గిపోతున్నారు. థాయ్‌లాండ్, శ్రీలంగ, మలేషియా, మాల్దీవులు టూరిస్టులను ఆకట్టుకుంటున్నాయి. ఇక కొన్ని దేశాల్లో ఖర్చు తక్కువగా ఉండడం కూడా విదేశాలకు వెళ్లేందుకు కారణంగా పరిశీలకులు చెబుతున్నారు.ఇక గోవాలో టాక్సీ మాఫియా విదేశీ టూరిస్టులను ఇబ్బంది పెడుతోంది. గతంలోనూ వెలుగు చూశాయి.వాటికారణంగా టూరిజం ఇమేజ్ దెబ్బతింటోంది. ఇక గోవాలో అసౌకర్యాలు, గోవా టూరిస్ట్ డెస్టినేషన్‌గా ఎంచుకవడానికి ఫారిన్ టూరిస్టులు వెనుకాడుతున్నారు. ఐదేళ్లుగా పర్యాటకుల సంఖ్య తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇక థాయ్‌లాండ్, వియత్నాం, ఇండోనేషియాతో పోలిస్తే మన గోవాలో సౌకర్యాలు తక్కువగా ఉన్నాయ. దీంతో తెలుగు టూరిస్టులు కూడా గోవాకు వెళ్లకుండా ఫారిన్ ట్రిప్ వేస్తున్నారు. మౌలిక సదుపాయాలు, రవాణా, ఇతర టూరిస్టుల భద్రత విషయంలో గోవాకన్నా చురుగ్గా ఉన్నాయి..

# పని ఒత్తిడితో వేళ్లు నరికేసుకున్న ఉద్యోగి

## సూరత్‌లో షాకింగ్ ఘటన



ముంబై: ఉద్యోగంలో ఒత్తిడితో ఓ ఉద్యోగి తన ఎడమ చేతి వేళ్లను తానే నరికేసుకున్నాడు. వారం రోజుల క్రితం సూరత్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చేతివేళ్లు నరికేసుకున్న 32 ఏండ్ల వ్యక్తి.. నగరంలోని ఓ నగల దుకాణంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. అతడి ఎడమ చేతి నాలుగువేళ్లు తెగిపోయాక అక్కడే స్పృహ తప్పి పడిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ జరపగా.. తనపై దాడి జరిగిందని తొలుత పోలీసులను నమ్మించాడు. దీంతో కేసు విచారణ ఓ పజిల్‌గా మారింది. క్రైమ్ బ్రాంచ్ రంగంలోకి దిగా విచారణ జరపటంతో అసలు విషయం బయటకు వచ్చింది. స్థానికంగా ఉండే ఓ దుకాణంలో పదునైన స్టీల్ కత్తిని కొనుగోలు చేసిన సంగతి తెలుసుకున్న పోలీసులు అతడి చెబుతున్న విషయంపై అనుమానం వ్యక్తం చేశారు. చేస్తున్న ఉద్యోగాన్ని వదిలేయాలన్న కసితో, తనకు తానే హాని తలపెట్టుకున్నానని చివరికి అతడు ఒప్పుకున్నాడు. నగల దుకాణం యజమాని తన తండ్రికి దగ్గరి స్నేహితుడు అయినందున, ఉద్యోగంలో కొనసాగాలన్న ఒత్తిడి తనపై ఉందని, దీంతో పరిస్థితుల నుంచి తప్పించుకోలేక.. చేతి వేళ్లు కోసుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్టు అతడు వివరించాడు.

# అయ్యప్ప ఆలయంలో మహా అన్నదానం



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయాలో, ఆలయ కమిటీ ఛైర్మెన్ సింగిరిగొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో సోమవారం మహా అన్న దాన కార్య కార్యక్రమం నిర్వహించారు.కార్యనిర్వహకులు చింతల సాంబారెడ్డి శ్రీలత, వెన్నంపల్లి వెంకట సత్యనారాయణ శర్మ, రమేష్ జ్యోతి,యజ్ఞం వీరమాంబరవీందర్, పూల బోయిన శారద జగన్మోహన్, బోడ పార్వతి క్రాంతి దంపతుల కూతురు రిషి ప్రియ, మెరుగు జ్యోత్స్న శ్రీకాంత్, వైష్ణవి జువెలర్స్ పాల్గొని మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శరణు ఘోషతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖరం, శ్రీరామ్ ఈశ్వరయ్య, బాల్నే సర్వేశం, శ్రీరాముల శంకరయ్య,శిగిరిగొండ వేణుగోపాల్ గుప్తా, బీరం రవీందర్ రెడ్డి, భూపతి లక్మినారాయణ, రాజశేఖర్, ఆలయ గురు స్వాములతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ అమలు చేస్తాం

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: నోటిఫికేషన్లు విడుదల చేయడం అంటే ఉద్యోగాలు ఇవ్వడం కాదని, ఇది గత పాలకుల విధానమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఉద్యోగాల భర్తీపై సోమవారం కౌన్సిల్‌లో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 55,172 ఉద్యోగాలు భర్తీ చేశామని, అందులో 54,573 మందికి నియామక ఉత్తర్వులు ఇచ్చామని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేశామన్నారు. గత పదేళ్లుగా ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో యువత అసంతృప్తితో ఉన్నారని, యువత ఉద్యోగాల కోసం ఇందిరమ్మ పాలకవర్గం తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఉద్యోగాల కోసమే తెలంగాణ ప్రజలు ఈ ప్రభుత్వాన్ని తీసుకొచ్చారని అన్నారు. నిరుద్యోగ యువత ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని భట్టి అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే 55 నుంచి 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, గత పాలకులు పదేళ్లలో ఒక్క గ్రూప్-1 పరీక్ష కూడా నిర్వహించలేదని, గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేయలేదన్నారు. తాము అధికారంలోకి రాగానే పాత, కొత్త ఖాళీలను కలిపి గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. ఈ పరీక్షలను ఆపాలని



కొంతమంది కోర్టుకు వెళ్లారని భట్టి విక్రమార్క అన్నారు. కానీ హామీ మేరకు 563 పోస్టులకు పరీక్ష నిర్వహించారు. 11062 ఖాళీలతో డీఎస్సీ నిర్వహించి 10,600 మందికి నియామక ఉత్తర్వులు ఇచ్చామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఉద్యోగ నియామక పరీక్షలన్నీ పారదర్శకంగా జరుగుతున్నాయని, ప్రశ్నపత్రం లీక్ కాలేదని, ఖాళీలను భర్తీ చేస్తున్నామని వివరించారు. ఉద్యోగ క్యాలెండర్ ప్రకారం ఖాళీగా ఉన్న పోస్టులను దశలవారీగా భర్తీ చేస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఉర్దూ మీడియంలో బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి డీ-రిజర్వేషన్ విధానాన్ని పరిశీలించాలని కొందరు సభ్యులు కోరారని, అయితే అది సాధ్యం కాలేదన్నారు.

కఠిననియమాలను పాటించి దీక్ష కాలం పూర్తి చేసిన స్వాములకు యాకయ్య గురుస్వామి ఆదివారం సామూహికంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో స్వయంబుగా వెలసిన శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో యాకయ్య గురుస్వామి అయ్యప్ప మాల ధరించిన 50 మంది స్వాములకు ఇరుముడి కడుతుంటే స్వామియే శరణం అంటూ అయ్యప్ప శరణాలతో ఆలయం ప్రతిధ్వనించింది. మునుపు ఎన్నడు లేని విధంగా శివాలయంలో జన జాతర తలపించి అయ్యప్ప శరణాలతో మారుమ్రోగింది. అనంతరం మాలాధారులకు ప్రత్యేకంగా తయారు చేసిన ప్రసాదాలు స్వాములు, భక్తులు



స్వీకరించారు. ముందుగా శివాలయం పీఠంలో నిత్య పూజలో భాగంగా గణపతి, సుబ్రమణ్యం, నెయ్యాభిషేక ప్రియుడు నారికెళ్లస్వాములకు అష్టోత్తర నామాలతో గురుస్వామి విద్యాసాగర్ రెడ్డి గురుస్వామి యాకయ్యతో పూజలు చేయించారు. కఠిన నియమాలను ఆచరించి (41 రోజులు) మండల దీక్ష కాలం పూర్తి చేసిన మాలాధారులు అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతికరమైన అభిషేక ప్రియుడికి ఇరుముడి నెయ్యి సమర్పించేందుకు వివిధ వాహనాల్లో శబరిమలై బయలుదేరారు.

# జర్నలిస్టుల బలం, బలగం టీయూడబ్ల్యూజే (ఐజేయూ)

**- జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఇరంతర పోరాటం**

**- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్**



గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: జర్నలిస్టుల బలం, బలగం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ అన్నారు. ఆదివారం గోదావరి ఖని ప్రెస్ క్లబ్ లో యూనియన్ సభ్యత్వాన్ని ఐజేయూ జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎం. వంశీ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోల లక్ష్మణ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్ లతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో యూనియన్ మూడవ జిల్లా మహాసభను నిర్వహించనున్న సందర్భంగా జిల్లావ్యాప్తంగా సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. మహాసభ రోజున జిల్లా నూతన కార్యవర్గాన్ని కి ఎన్నికలు ఉన్నామని తెలిపారు. క్రమశిక్షణ గల సంఘం టీయూడబ్ల్యూజే ఉందని అన్నారు. 40 ఏళ్లుగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం అని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలుగా జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని, కానీ ఇప్పటివరకు ఆ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఇటీవల పెద్దపల్లి లో జరిగిన యువ వికాసం బహిరంగ సభకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లాకు చెందిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. మరికొద్ది రోజులు తమ సమస్యలు పరిష్కారం కోసం వేచి చూస్తామని, ఆలోపు పరిష్కారం కాకపోతే పోరాటం చేయక తప్పదని అన్నారు. ఆ పోరాటానికి జర్నలిస్టులంతా సిద్ధంగా ఉండాలని కోరారు. ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ వంశీ మాట్లాడుతూ ,జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాటం చేసే యూనియన్ టీయూడబ్లూజే (ఐజేయూ) అని అన్నారు. జర్నలిస్టులకు అండగా నిలుస్తున్నదని తెలిపారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం పదిహేనుగా పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైన ఇండ్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయకుంటే విస్తృత పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్, దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సిపెల్లిరాజేశం జాయింట్ సెక్రెటరీ జక్కం సత్యనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు, కేఎస్ వాస్.సురభి శ్రీధర్, మెంబర్స్ దబ్బెట శంకర్ , కొండల్ రెడ్డితోపాటు, పాత్రికేయులు దయానంద్ గాంధీ, వడ్డేపల్లి దినేష్, సిహెచ్ రాజేష్, మాటేటి శ్రీనివాస్, బొల్లం మధు, మామిడి అశోక్, కే. శంకర్, ఎం. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వరుడు కి ఆరుద్రోత్సవం , అన్నాభిషేకం

పెనుమంట్ర: సుప్రసిద్ధ శైవక్షేత్రం జుత్తిగ లోని శ్రీ ఉమా వాసుకి రవి సోమేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా ఆరుద్రోత్సవం జరిగింది. సోమవారం, స్వామివారి జన్మనక్షత్రం కావడంతో, ఈ పుణ్యక్షేత్రంలో స్వామివారి వార్షిక ఆరుద్రోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది. అరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని.ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ , ర్యాలీ వాసు శర్మ ఆధ్వర్యం లో వాసుకి రవి సోమేశ్వర స్వామి కి ఏకాదశ రుద్రాభిషేకం, సువర్ణ జలాభిషేకం , నిర్వహించారు. అనంతరం స్వామివారికి అన్నాభిషేకం, విశేష పూజలు చేశారు. శ్రీ పార్వతీ దేవి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మానవహక్కులు సామాజిక న్యాయం వైస్ ప్రెసిడెంట్ ముద్రగడ. దుర్గా రెడ్డీ , ఆలయ ఈ ఓ. సోమేశ్వరి , తితిదే వేద పండితుడు వేమూరి ఫణీంద్ర శర్మ , దేవాదాయశాఖ అధికారి సాయి ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే నూతన కమిటీకి పొన్నం అభినందనలు

**-జర్నలిస్టులకు అండగా నిలవాలని సూచన**

**-జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామంటూ హామీ**

**-బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: అంతర్గత ఎన్నికల్లో ఐజేయు అనుబంధ టీయూడబ్ల్యూజే లో నూతనంగా ఎన్నికైన కరీంనగర్ జిల్లా కార్యవర్గానికి రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శిగా ఎన్నికైన కొయ్యడ చంద్రశేఖర్, కోశాధికారిగా ఎన్నికైన గాజుల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గాండ్ల సంపత్, శైలేందర్, ఎండి సుకూర్, సంయుక్త కార్యదర్శు లుగా ఎన్నికైన డి సంపత్,పోలు సంపత్, చిర్ర తిరుపతి ల పేర్లను ప్రస్తావిస్తూ అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కొత్త కార్యవర్గం జర్నలిస్టుల పక్షాన వారికి అండగా నిలబడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తుందని ఆయన స్పష్టం చేశారు.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు సూపర్ గేమ్ ఛేంజర్ అని ప్రభుత్వ పెద్దలు వెల్లడిస్తున్నారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సగం తెలంగాణ అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగు రోడ్డు నుంచి సుమారు 40 కి.మీ దూరం నుంచి ఈ ప్రాజెక్టును ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఉత్తర, దక్షిణ భాగాలుగా ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఉత్తర భాగం భూసేకరణ దాదాపు పూర్తయింది.తెలంగాణ మణిహారంగా చేపడుతున్న రీజినల్ రింగు రోడ్డుపై కీలక అప్డేట్ వచ్చింది. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి గడ్కరీతో సమావేశమైన సీఎం రాష్ట్రానికి సంబంధించి పలు జాతీయ రహదారులు, ఇతర రహదారుల వివరాలను తెలియజేసి సత్వరం అనుమతులు మంజూరు చేయాలని కోరారు. 2017లోనే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని 161 ๐๐ జాతీయ

ఒదని, మిగిలిన 62 కిలోమీటర్లు అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని చెప్పారు. ఆ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, అందుకు 2024-25 బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ ఏపీలోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్య నగరాలైన హైదరాబాద్-విజయవాడ (ఎన్.హెచ్-65) రహదారిని 6 వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు.పర్వత్ మాల ప్రాజెక్ట్‌లో యాదగిరి గుట్ట దేవాలయం, నల్గొండ పట్టణంలోని హనుమాన్ కొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద రోప్ వేలను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. గోదావరి, కృష్ణా నదులపై గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతాల్లో.. ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉన్న 10 చోట్ల పాంటూన్ బ్రిడ్జిలు మంజూరు చేయాలన్నారు. నల్గొండ జిల్లాల్లో ఎన్.హెచ్-65 పక్కన 67 ఎకరాల ప్రభుత్వ భూమిలో ట్రాన్స్ పోర్ట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలిసిన వారిలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పలువురు ఎంపీలు ఉన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





ఖమ్మం యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఖమ్మం మదీన మసీదు అధ్యక్షుడు ఎం.డి. హకీం ముస్తఫా నగర్ ఏరియాలోని మైనారిటీలకు ఖబరస్తాన్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన చింతలపాటి చెన్నారావ్ మన ఊరు మన బడి పథకం క్రింద తల్లాడ మండలం కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 45 లక్షల విలువ గల పనులు చేశానని, అందులో 10 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, త్వరగా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యా శాఖ అధికారికు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన కృష్ణవేణి వల్లభి గ్రామం నందు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పోస్ట్ ఖాళీ అయినందున ఎస్టి కులస్తురాలైన తనకు అవకాశం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.తల్లాడ గ్రామానికి చెందిన ఈలప్రోలు అంజలి ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు

**- 18, 19 తేదీల్లో సత్తుపల్లిలో నిర్వహణ**

**- 600 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు**

**- హాజరుకానున్న బీవీ రాఘవులు, తమ్మినేని**

**- సీపీఐ (ఎం) అంటేనే నిత్యం పోరాటాలు**

**" పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**




ఖమ్మం యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16: సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు సత్తుపల్లి పట్టణంలో ఈనెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. మొత్తం ఈ మహాసభలకు 600 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు హాజరవుతారని చెప్పారు. సీపీఐ (ఎం) అంటేనే నిత్యం పోరాటాలని తెలిపారు. భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించుకునేందుకు ప్రతి మూడేళ్లకోసారి గ్రామం నుంచి జాతీయస్థాయి వరకు మహాసభలు నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునే సంస్కృతి ఒక్క సీపీఐ (ఎం) పార్టీకే ఉందని స్పష్టం చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా మాట్లాడారు. ఈ మహాసభలకు సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సాయిబాబు హాజరవుతారని వివరించారు. మహాసభల ప్రారంభానికి ముందు సత్తుపల్లి డివిజన్ కార్యాలయం నుంచి మహాసభల ప్రాంగణం వరకు ప్రదర్శన నిర్వహిస్తామని చెప్పారు. శాఖ నుంచి జాతీయస్థాయి వరకు కార్యవర్గం: సీపీఐ (ఎం) గ్రామ శాఖ నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి మూడేళ్లకోసారి మహాసభలు నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకునే ఆనవాయితీ దేశంలో సీపీఐ (ఎం) పార్టీకి మాత్రమే ఉందన్నారు. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో 516 శాఖ మహాసభలు, 28 మండల, పట్టణ మహాసభలు, ఐదు డివిజన్ మహాసభలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చెప్పారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు...: సీపీఐ (ఎం) అంటేనే పోరాటాలు.. ప్రతి మూడేళ్లకోసారి నిర్వహించే మహాసభల్లో ఉద్యమాల రూపకల్పన పై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. గడచిన మూడేళ్లలో సీపీఐ (ఎం) నిర్వహించిన ముఖ్యమైన పోరాటాల గురించి వివరించారు. 2022 అక్టోబర్ లో అశ్వారావుపేట - అదిలాబాద్ వరకు రోడ్లు దిగ్బంధించి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మెడలు వంచి జిల్లాలో 8 వేల పోడు పట్టాలు సాధించుకున్నామని గుర్తు చేశారు. ల్యాండ్ పూలింగ్ లో భాగంగా ప్రజల నుంచి తీసుకున్న 820 ఎకరాల భూములను కాపాడగలిగామని చెప్పారు. 350 గ్రామాల్లో కూలి పోరాటాలు నిర్వహించామని తెలిపారు. నాగపూర్ టు అమరావతి, దేవరపల్లి - ఖమ్మం, సీతారామ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం జరిపిన భూసేకరణ ద్వారా నిర్వాసితులకు తగిన పరిహారం ఇప్పించడంలో సీపీఐ (ఎం) కృషి ఎనలేనిదని చెప్పారు. జిల్లాలో 3.78 లక్షల మంది రైతులకు గాను 1.20 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేయడంపై పోరాటాలు నిర్వహించామని తెలిపారు. దేశంలో మతతత్వానికి వ్యతిరేకంగా సీసీఏ, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ద్వారా 40 పైగా సెమినార్లు నిర్వహించామన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా 232 కేంద్రాల్లో సభలు నిర్వహించినట్లు చెప్పారు. 2022లో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో నిర్వహించినట్లు చెప్పారు. సభలకు లక్ష మందిని సమీకరించి, ఖమ్మానికి 5 వైపుల నుంచి 30 వేల మందితో ఎరుపు ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ముఖ్యఅతిథిగా హాజరైనట్లు తెలిపారు. ఇవేకాక ధరల పెంపు, పన్నుల పెంపు, బడ్జెట్లో జిల్లాకు తగిన కేటాయింపులు లేకపోవడాన్ని నిరసిస్తూ ఉద్యమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలపైనా సీపీఐ (ఎం) పోరాటాలు నిర్వహించిందన్నారు. 400 కేంద్రాల్లో సీతారాం ఏచూరి సంస్మరణ సభలు నిర్వహించామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు నతనడకన సాగుతుండటం, రూ.2వేల కోట్ల అంచనా వ్యయంతో మొదలై నేడు రూ 20 వేల కోట్లకు చేరినా ప్రాజెక్ట అందుబాటులోకి రాకపోవడంపై ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఆరుచోట్ల వైద్య శిబిరాలు: ప్రజా పోరాటాలే కాదు ప్రజలకు సర్వీస్ అందించే విషయంలోనూ సీపీఐ (ఎం) ముందుంటుందని ప్రస్తావించారు. గత ఎనిమిది తొమ్మిది సంవత్సరాలుగా జిల్లాలో ఆరు చోట్ల పార్టీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వీటి ద్వారా ప్రతినెల 4,000 మంది వైద్యం పొందుతున్నారని పేర్కొన్నారు. వీరికి రూ.100కే రూ.2వేలకు పైగా విలువ చేసే మందులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికీ రూ.20 లక్షల విలువ చేసే మందులను పంపిణీ చేశామన్నారు. వరదల్లో చిక్కుకున్న జనాన్ని తన పార్టీ కార్యకర్తలు రక్షించారని, వరద బాధితులకు భోజనాలు, తాగునీరు, దుస్తులు సమకూర్చినట్లు చెప్పారు. 7000 మందికి పాత దుస్తులు అందజేసినట్లు తెలిపారు. ఈ మహాసభల్లో భాగంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంపై, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపన, ఖమ్మంలో విశ్వవిద్యాలయం ఏర్పాటు, నిమ్స్ తరహా వైద్య కళాశాల, ఆరు గ్యారంటీల అమలుపై తీర్మానం చేస్తామని వెల్లడించారు. విలేకరుల సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 16 :** కాంగ్రెస్ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌పై తప్పుడు నివేదికలు వెల్లడించిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని "హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో నిరూపితమైందని కేటీఆర్ అన్నారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్బీఐ నివేదికలో స్పష్టం చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్లు అంటూ తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారమిచ్చి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారని అన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ కార్య విధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ శాసనసభా పక్షం తరపున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న అంశంలోనూ సభా హక్కుల నోటీసులు ఇచ్చామని తెలిపారు. లగచర్ల వంటి బాధాకరమైన సంఘటన జరిగినప్పుడు, టూరిజంపైన అసెంబ్లీలో చర్చ పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతుందని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల అంశంపై శాసనసభలో చర్చించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసలైన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం సవరణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సవరణ ఇవ్వని పక్షంలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అప్పటి స్పీకర్ మనోహర్ అంగీకరించారని గుర్తుచేశారు. దానిపై అప్పుడు సభలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న పద్ధతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో ఉన్నటువంటి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ శాసనసభలో అనుమతి ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అప్పులపై బయట కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 7 లక్షల కోట్ల అప్పు అంటూ లేని అప్పు గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లు చెబుతున్న అప్పుల లెక్కలు తప్పు కాబట్టి.. ఈ ప్రభుత్వం కడుతున్నామని చెబుతున్న నెలకు 6వేల 500 కోట్ల వడ్డీ లెక్కలు కూడా తప్పే అని స్పష్టం చేశారు. ఏడాదికి కేవలం రూ.22 వేల కోట్ల వడ్డీ మాత్రమే కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా కేవలం టూరిజంపైనే రాష్ట్ర ప్రభుత్వం చర్చకు స్వీకరించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం బాగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి 100కి పైగా చేసిన పర్యటనలతో ఢిల్లీ టూరిజం బాగా పెరిగిందని విమర్శించారు. మరోవైపు 40 మంది లగచర్ల రైతులను జైలులో పెట్టడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సోషల్ మీడియా కార్యకర్తల నుంచి మొదలుకొని పార్టీ నాయకులను జైల్లో పెడుతున్న జైలు టూరిజం.. బెయిల్ వచ్చిన తర్వాత కూడా నటులను జైలులో ఉంచుతున్న జైలు టూరిజం.. ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతుంటే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి చేస్తున్న జైలు టూరిజం.. ఈ విధంగా తెలంగాణలో జైలు టూరిజం బాగా నడుస్తుందని అన్నారు. సర్పంచ్‌ల సమస్యలపై కూడా శాసన సభలో చర్చకు లేవనెత్తామని కేటీఆర్ తెలిపారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశామన్నారు. గత నెలలో బడా కాంగ్రాక్టర్లకు ఇచ్చిన రూ.1200 కోట్ల నిధుల్లో సగం ఇస్తే.. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని స్పీకర్ కు కూడా విజ్ఞప్తి చేశామని నచెప్పారు. లగచర్ల అంశంపై కూడా సభలో చర్చించాలని స్పీకర్‌ను కోరినట్లు కేటీఆర్ తెలిపారు. రైతులను అక్రమంగా జైలులో ఉంచిన కాంగ్రెస్ సర్కార్ తీరుపై రాష్ట్ర ప్రజలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని శాసన సభలో తెలియజేయాలని డిమాండ్ చేశారు.



విరాట్ కోహ్లి తీరు మారలేదు. ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని వేటాడి వికెట్ పారేసుకునే తన బలహీనతను బ్రిస్బేన్ లో జరుగుతున్న మూడో టెస్టులోనూ కొనసాగించాడు. టీమ్ అప్పటికే త్వరగా రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా ఆడాల్సిన కోహ్లి.. ఇలా ఔటవడం అభిమానులు, మాజీ క్రికెటర్లను తీవ్ర అసంతృప్తికి గురి చేస్తోంది. కోహ్లి రిటైరవ్వాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తుండటం గమనార్హం. ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్ లోని గబ్బా స్టేడియంలో జరుగుతున్న మూడో టెస్టులోనూ టీమిండియా కష్టాల్లో పడింది. టాపార్డర్ వైఫల్యం.. కోహ్లి బాధ్యతారాహిత్యమైన షాట్ మ్యాచ్ లో ఆస్ట్రేలియా పైచేయి సాధించేలా చేసింది. దీంతో ఎక్స్ లో రిటైర్అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. విరాట్ కోహ్లితోపాటు కెప్టెన్ రోహిత్ శర్మ రిటైరవ్వాలంటూ ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. మూడో రోజు లంచ్ కు ముందు హేజిల్‌వుడ్ బౌలింగ్ లో ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని వేటాడబోయి విరాట్ కోహ్లి.. వికెట్ కీపర్ కేరీకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అతడు ఇలా ఔటవడం ఇదే తొలిసారి కాదు. చాలా రోజులుగా విరాట్ బలహీనత ఇదే. దానిని అతడు అధిగమించకపోవడంతో ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోహ్లి టెస్టుల్లో నుంచి రిటైర్ కావాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు. ఈ టెస్టులో అతడు కేవలం 3 పరుగులకే ఔటయ్యాడు.విరాట్ కోహ్లి ఔటైన తీరుపై అటు మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సంజయ్ మంజ్రేకర్ లాంటి వాళ్లు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడాల్సిన అవసరం ఏముందంటూ గవాస్కర్ మండిపడ్డాడు. ఈ మ్యాచ్ లో కామెంటరీ చేస్తున్న అతడు.. విరాట్ ఔటవగానే తన అసహనం వ్యక్తం చేశాడు."ఆ బంతి నాలుగో స్టంప్ పై పడి ఉంటే అర్థం చేసుకునేవాడిని. కానీ చాలా దూరంగా ఉంది. ఏడో, ఎనిమిదో స్టంప్ దగ్గర పడింది. అసలు దానిని ఆడాల్సిన అవసరం లేదు. అతడు చాలా నిరాశ చెంది ఉంటాడు. కోహ్లి కాస్త ఓపిక పట్టి ఉంటే.. రాహుల్ తో కలిసి అలాగే ఆడుతూ ఉంటేవాడు" అని గవాస్కర్ అన్నాడు. రెండో టెస్టులోనూ కోహ్లి ఇలా ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడి వికెట్ పారేసుకున్నాడు. 2004లో సచిన్ టెండూల్కర్ ఇలాగే ఇబ్బంది పడుతున్న సమయంలో ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడకుండా ఎలా తనను తాను నిగ్రహించుకున్నాడో చూసి నేర్చుకోవాలని పలువురు కోహ్లికి సూచిస్తున్నారు. అటు మరో మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ కూడా కోహ్లి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. అతని పేరు ప్రస్తావించకుండా టీమ్ లో కొందరు బ్యాటర్లు పదే పదే ఒకే తప్పును రిపీట్ చేస్తున్నారని, ఈ విషయంలో బీసీసీఐ ఆలోచించి బ్యాటింగ్ కోచ్ పాత్రను పరిశీలించాల్సిన అవసరం ఉందని అతడు స్పష్టం చేశాడు.

# నిప్పులు చెరిగిన స్టార్క్..




టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌ను ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ మరోసారి బోల్తాకొట్టించాడు. గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో రెండో బంతికే పెవిలియన్‌కు చేర్చాడు. తొలి బంతి ఔట్ సైడ్ ఎడ్జ్ తీసుకుని ఫోర్త్ స్లిప్-గల్లీ నుంచి బౌండరీ వెళ్లింది. అయితే రెండో బంతిని ఫ్లిక్ షాట్‌గా బౌండరీ సాధించాలని జైస్వాల్ యత్నించాడు. అది నేరుగా షార్ట్ మిడ్ వికెట్‌లో ఉన్న మిచెల్ మార్ష్ చేతుల్లోకి వెళ్లింది. ఈ సిరీస్‌లో జైస్వాల్‌ను స్టార్క్ ఔట్ చేయడం మూడోసారి. రెండో టెస్టులో జైస్వాల్‌ను తొలి బంతికే ఔట్ చేసిన స్టార్క్ ఈ మ్యాచ్‌లో రెండో బంతికి పెవిలియన్‌కు చేర్చాడు. కాగా, జైస్వాల్ ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ల ముందు తడబడుతున్నాడు. టెస్టుల్లో తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో ఆరు సార్లు లెఫ్టార్మ్ పేసర్లకే వికెట్ సమర్పించుకున్నాడు. 158 బంతుల్లో 17.33 సగటుతో 104 పరుగులు చేసి ఆరు సార్లు వికెట్ కోల్పోయాడు.మరోవైపు మిచెల్ స్టార్క్ తన తర్వాతి ఓవర్‌లోనే మరో వికెట్ సాధించాడు. శుభ్‌మన్ గిల్‌ను బోల్తాకొట్టించాడు. స్టార్క్ వేసిన బంతిని డ్రైవ్‌కు ప్రయత్నించి గల్లీలో ఉన్న మిచెల్ మార్ష్‌కు గిల్ చిక్కాడు. దీంతో టీమిండియా ఆరు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 117.1 ఓవర్లలో 445 పరుగుల భారీ స్కోరు చేసింది. ట్రావిస్ హెడ్ (152బీ 160 బంతుల్లో, 18 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (101బీ 190 బంతుల్లో, 12 ఫోర్లు) శతకాలు




సాధించారు. అలెక్స్ కేరీ (70బీ 88 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకం బాదాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఆరు, మహ్మద్ సిరాజ్ రెండు, ఆకాశ్ దీప్, నితీశ్ కుమార్ రెడ్డి చెరో వికెట్ తీశారు. ఓవర్‌నైట్ స్కోరు 405/7తో మూడో రోజు ఆటను ఆరంభించిన ఆసీస్ మరో 40 పరుగులే చేసి చివరి మూడు వికెట్లు కోల్పోయింది.

# బుమ్రాకు ఇసా గుహ క్షమాపణ





టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు అతని అభిమానులకు ఇంగ్లండ్ మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఇసా గుహ క్షమాపణలు చెప్పింది. దురుద్దేశంతో తాను ఆ పదాన్ని ఉపయోగించలేదని స్పష్టం చేసింది. ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో బుమ్రా ఐదు వికెట్ల ఘనతను అందుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బుమ్రాను కొనియాడుతూ.. ఇసా గుహ 'మోస్ట్ వాల్యుబుల్ ప్రిమేట్'అనే పదాన్ని ఉపయోగించింది. ప్రిమేట్ అనేది చింపాజీ క్యారెక్టర్‌తో తీసిన ఆంగ్ల హాస్య చిత్రం పేరు. దాంతో బుమ్రాను ఇసా గుహ చింపాంజీతో పోల్చిందని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. తన తప్పును తెలుసుకున్న ఇసా గుహ.. మూడో రోజు ఆట ఆరంభంలోనే బుమ్రాతో పాటు అతని అభిమానులకు క్షమాపణలు తెలియజేసింది. 'రెండో రోజు ఆటలో కామెంట్రీ చేస్తూ ఓ పదం ఉపయోగించాను. కానీ, అది విపరీత అర్థాలకు దారి తీసింది. ఆ పదం ఉపయోగించడం వల్ల ఎవరైన బాధపడితే క్షమించండి. ఇతరుల గౌరవానికి భంగం కలిగించేలా నేను ఎప్పుడూ మాట్లాడను. నా మాటలు పూర్తిగా వింటే.. బుమ్రాను కొనియాడినట్లు మీకు అర్థమవుతోంది. టీమిండియా ఆటగాళ్లను నేను ఎప్పుడూ తక్కువ చేసి మాట్లాడను. క్రికెట్ కోసం పాటుపడే వారికి కోసం అండగా ఉంటాను. బుమ్రా విషయంలోనూ అతడు సాధించిన ఘనతలను కొనియాడే క్రమంలో తప్పుడు పదం వాడాను. అందుకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నా. సౌత్ ఆసియా వారసత్వం కలిగిన నేను ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయలేదని అక్కడి వాళ్లు భావిస్తారని అని ఆశిస్తున్నా. అసాధారణమైన టెస్ట్ మ్యాచ్‌కు ఇలాంటి వ్యాఖలు నష్టం చేయవు.'అని ఇసా గుహ పేర్కొంది. లైవ్ టెలికాస్ట్‌లో క్షమాపణలు చెప్పిన ఇసా గుహను టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కొనియాడాడు. పొరపాట్లు చేయడం సహజమని, ఉత్కంఠభరితంగా సాగే మ్యాచ్‌లో కొన్నిసార్లు ఇలాంటివి జరుగుతుంటాయని, వాటిని సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించాడు.

# విడుదల తేదీ ప్రకటించిన అనుష్క 'ఘాటి'



అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ మూవీని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను వదిలింది. ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. భారతదేశంలోని కొండ లోయలలో నివసించే జీవితాల ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇందులో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్‌గా, అనంతరం లెజెండ్‌గా ఎలా మారింది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే అంటూ మేకర్స్ తెలిపారు. ఇక కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది. ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# అన్నదమ్ములతో రొమాన్స్ చేయబోతున్న శ్రీలీల..



సినిమాతో టీలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ శ్రీలీల. ఈ సినిమాతో ఆమె ఫేత్ మారిపోయిందనే చెప్పాలి. ఆ తర్వాత ధమాకా చిత్రంతో మరోసారి తన సత్తా చాటింది శ్రీలీల. ఈ సినిమా తర్వాత ఆమె పేరు మారుమోగింది. అమ్మడు డ్యాన్స్, క్యూట్ నెస్ తో ఆడియన్స్ ఫిదా అయ్యారనే చెప్పాలి. ఎలాంటి తడబాటు లేకుండా అందంగా డ్యాన్స్ చేసింది కూడా శ్రీలీల. ధమాకా చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఆ తర్వాత శ్రీలీల టాలీవుడ్ లో మోస్ట్ వాంటెండ్ హీరోయిన్ గా ఎదిగిపోయింది. ధమాకా సినిమా తర్వాత శ్రీలీలకు కాస్త ఫ్లాప్ లు రుచి చూపించాయి . అయినప్పటికీ మహేష్ బాబు సరసన గుంటూరు కారం చిత్రంలో నటించ అవకాశం కూడా దక్కింది. శ్రీలీలకి అది బిగ్గెస్ట్ ఆఫర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ ఆ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఫేమ్ ను సంపాదించి పెట్టలేదు. దీనితో శ్రీలీల కెరీర్ జోరు తగ్గుతోంది అనుకున్నారు అంతే. అదే సమయంలో ఏకంగా పుష్ప 2 సినిమాలో తన డ్యాన్స్ తో ప్రతి ఒక్కరిని మరోసారి మెస్మరైజ్ చేసింది. ఈ ఐటెం సాంగ్ శ్రీలీల కెరీర్ కి బూస్టప్ ఇచ్చిందని చెప్పవచ్చు. నేషనల్ వైడ్ గా శ్రీలీలకి పాపులారిటీ వచ్చేసింది. పుష్ప సినిమాలో సమంత తన డ్యాన్స్ తో, నటనతో ఎంతో మందిని ఆకట్టుకుంది. ఇప్పుడు ఏకంగా శ్రీలీల ఆ ఆఫర్ ను కొట్టేసి తన రేంజ్ ను పెంచుకుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు శ్రీ లీల తదుపరి చిత్రాల గురించి క్రేజీ న్యూస్ బయటకి వస్తుంది.అఖిక్ అక్కినేని కెరీర్ ఆరంభం నుంచి ఒక్క హిట్ కూడా లేదనే చెప్పాలి. చివరగా ఈయన నటించిన ఏజెంట్ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద భోల్తా కొట్టింది. దీనితో అఖిల్ కొంత గ్యాప్ తీసుకున్నాడు. ఆ తర్వాత తన నెక్ట్స్ సినిమా కోసం రెడీ అవుతున్నాడు. వినరో భాగ్యము విష్ణుకథ సినిమా దర్శకుడు మురళి కిషోర్ దర్శకత్వంలో ఈ హీరో తన తదుపరి సినిమా ఉండబోతుందని టాక్. అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థలు ఈ సినిమాను కలిసి నిర్మిస్తున్నాయట. ఈ చిత్రంలో హీరోయిన్ గా శ్రీలీల ఎంపికైందని టాక్. త్వరలో అధికారికంగా ఈ చిత్రాన్ని ప్రకటిస్తారట. అఖిల్ సినిమాలో మాత్రమే కాదు నాగచైతన్య సినిమాలో కూడా శ్రీలీలనే ఫిక్స్ అయిందని టాక్. విరూపాక్ష దర్శకుడు కార్తీక్ దర్శకత్వంలో నాగ చైతన్య ఓ సినిమాకు సిద్ధం అవుతున్నారు. సూపర్ నేచురల్ అంశాలతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో హీరోయిన్ గా పూజా హెగ్డేని అనుకున్నారు. ఆ తర్వాత మరికొందరి పేర్లు వినిపించాయి. కానీ చివరికి శ్రీలీల ఫిక్స్ అయిందని టాక్. మొత్తంగా ఒకేసారి శ్రీలీల అన్నదమ్ములు చైతు, అఖిల్ లతో రొమాన్స్ చేయడానికి సిద్ధం అవుతుంది ఈ బ్యూటీ.

# మోహన్‌బాబు వివాదంలో మూడు కేసులు

## దర్యాప్తు కొనసాగుతోందన్న సిపి సుధీర్ బాబు

హైదరాబాద్, : మోహన్ బాబు మంచు మనోజ్ వివాదంలో ఇప్పటికే మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని..దర్యాప్తు చేస్తున్నామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. మోహన్ బాబు అరెస్ట్ విషయంలో ఎక్కడ ఆలస్యం లేదని స్పష్టం చేశారు. ఆయన వద్ద మెడికల్ రిపోర్ట్ తీసుకోవాలని చెప్పారు. మోహన్ బాబుకు నోటీస్ ఇచ్చామని.. ఈ నెల 24 వ తేదీ వరకు సమయం అడిగారని తెలిపారు. 24వ తేదీ వరకు తెలంగాణ హైకోర్టు కూడా మోహన్ బాబుకు మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. 24వ తేదీ లోపు ఎగ్జామిన్ చేయొచ్చా లేదా అనే విషయం గురించి కోర్టును అడుగుతామని అన్నారు. రాచకొండ పరిధిలో మోహన్ బాబుకు ఎలాంటి గన్ లైసెన్స్ లేవని తేల్చిచెప్పారు. మోహన్ బాబు వద్ద రెండు గన్స్ ఉన్నాయన్నారు. డబుల్ బ్యారెల్ ఒకటి .స్పానిష్ మేడ్ రివాల్వర్ ఒకటి ఉందని వివరించారు. మోహన్ బాబుకు మరోసారి నోటీస్ ఇస్తామని తెలిపారు. మరోవైపు నోటీసులకు స్పందించకపోతే అరెస్ట్ చేస్తామని రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు. మరోవైపు.. మంచు ఫ్యామిలీలో ఇటీవల ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య ఏదో జరుగుతుందంటూ ప్రచారం జరిగింది. దీంతో శంషాబాద్ మండలంలోని జల్‌పల్లిలో మోహన్ బాబు నివాసంలోకి మంచు మనోజ్ బలవంతంగా వెళ్లారు. ఆ తర్వాత మోహన్ బాబు ఆడియో క్లిప్ విడుదల చేశారు. అదే సమయంలో మోహన్ బాబు పెద్ద కుమారుడు మంచు విష్ణు.. విదేశాల నుంచి హైదరాబాద్ వచ్చారు. ఇంతలో విలేకర్ల సమావేశంలో మంచు మోహన్ బాబు సీరియస్ అయ్యారు. ఆ క్రమంలో ఓ మీడియా ఛానెల్ జర్నలిస్ట్‌పై ఆయన దాడి చేశారు. ఈ ఘటనపై జర్నలిస్ట్‌లు నిరసన బాట చేపట్టారు. ఈ నేపథ్యంలో పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మోహన్ బాబుపై హత్యయత్నం కేసు నమోదు అయింది. ఇంతలో మంచు మనోజ్ మీడియా ముందుకు వచ్చి..బుధవారం సాయంత్రం.. అంటే డిసెంబర్ 11వ తేదీ మీడియా ముందుకు వచ్చి.. అన్ని విషయాలు వివరిస్తానని ప్రకటించారు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ కార్యక్రమం రద్దు అయింది. హత్యాయత్నం కేసు నమోదు కావడంతో.. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ మోహన్ బాబు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కానీ మోహన్ బాబు అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అలాగే ఈ పిటిషన్‌కు సంబంధించిన విచారణను గురువారానికి వాయిదా వేసింది. దీంతో అరెస్ట్ నుంచి తప్పించుకోనేందుకు మోహన్ బాబు అజ్ఞాతంలోకి వెళ్లారంటూ ఓ చర్చ అయితే వాడి వేడిగా జరుగుతోంది. అలాంటి వేళ.. తాను ఎక్కడికి వెళ్లలేదంటూ మోహన్ బాబు ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. అనంతరం ఆయన్ని పోలీసులు విచారిస్తున్నారు.

# సినిమా



# పట్టు చీరలో సంయుక్త.. సో గోర్జియస్ గురూ!





మాలీవుడ్ బ్యూటీ సంయుక్త మీనన్ కు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి ఫేమ్ సంపాదించుకున్నారు. తనకంటూ ప్రత్యేక ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్నారు. వరుస హిట్స్ అందుకోవడం వల్ల గోల్డెన్ బ్యూటీ అనే ట్యాగ్ ను దక్కించుకున్నారు. ఆ తర్వాత వరుస చిత్రాల్లో నటించారు. తన యాక్టింగ్ తో అందరినీ మెప్పించారు. మూడేళ్ల క్రితం ఎరిడ చిత్రంతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఏడాది తెలుగు సినీ ప్రియులకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ మూవీతో పలకరించారు సంయుక్త. అందులో టాలీవుడ్ హల్క్ రానా భార్యగా కనిపించి మెప్పించారు. తన అందం, అభినయంతో అలరించారు. ఆ తర్వాత నందమూరి కళ్యాణ్ బింబిసారలో హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేశారు. ఆ సినిమాతో మంచి హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. అదే ఏడాది గాలిపట -2 మూవీతో శాండల్ వుడ్ లోకి కూడా సంయుక్త ఎంట్రీ ఇచ్చారు. ఇక బింబిసార హిట్ తో తెలుగులో వరుస అవకాశాలు అందుకున్నారు. సార్ మూవీతో ఆమె కెరీర్ మలుపు తిరిగిందనే చెప్పాలి. అందులో తన నటనతో ఫిదా చేశారు. ఆ తర్వాత సాయి దుర్గ తేజ్ విరూపాక్షతో కెరీర్ లోనే ది బెస్ట్ హిట్ ను అందుకున్నారు. అనంతరం డెవిల్ లో నటించినా.. అనుకున్న స్థాయిలో హిట్ సాధించలేకపోయారు. ఇప్పుడు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. యంగ్ హీరో నిఖిల్ తో స్వయంభూ సినిమా చేస్తున్నారు. శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ తో చెరో చిత్రంలో యాక్ట్ చేస్తున్నారు. వాటితో పాటు మరికొన్ని మూవీలను లైన్ లో పెట్టినట్లు తెలుస్తోంది. అయితే సినిమాలతో బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటారు. ఎప్పటికప్పుడు పర్సనల్ తోపాటు కెరీర్ విషయాలను షేర్ చేసుకుంటూ ఉంటారు. కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేస్తుంటారు. ఎక్కువగా చీరల్లో దిగిన ఫోటోస్ ను షేర్ చేస్తుంటారు. ట్రెడిషనల్ గా కనిపిస్తూనే మాయ చేస్తుంటారు. సింపుల్ అండ్ ప్లెయిన్ శారీస్ లో ఎక్కువగా ఫోటో షూట్ చేసి తన ఫ్యాన్స్ కు ట్రీట్స్ ఇస్తుంటారు అమ్మడు. తాజాగా కొత్త పిక్స్ ను షేర్ చేశారు. బనారస్ చీరలో అందాలు ఆరబోశారు. హెయిర్ లీవ్ చేసుకుని రకరకాల పోజులు ఇచ్చారు. సింపుల్ మేకప్ తో అందరినీ ఫ్లాట్ చేశారు. తన నవ్వు, చూపుతో మైండ్ బ్లాక్ చేశారు. సంయుక్త పిక్స్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతుండగా.. ఫోటోలు చాలా బాగున్నాయని నెటిజన్లు చెబుతున్నారు. లైకులు కొడుతూ షేర్ చేస్తున్నారు. సో గోర్జియస్ సంయుక్త మేడం జీ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# 2025 లో రిపీటెడ్ కాంబినేషన్స్ !





సక్సెస్ ఫుల్ కాంబినేషన్లు అంటే అంచనాలు పతాక స్థాయిలో ఉంటాయి. ఈసారి ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తారని అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. తాజాగా 2025 లో అలాంటి రిపీటెడ్ కాంబినేషన్స్ కనిపిం చబోతున్నాయి. ఈ కాంబినేషన్లో రిలీజ్ కు కూడా పెద్దగా సమయం పట్టకపోవచ్చు. దాదాపు అదే ఏడాది ఆ చిత్రాలు ప్రేక్షకుల ముందుకొచ్చే అవకాశం ఉంది. ఆ వివరాల్లోకి వెళ్తే... ఐకాన్ స్టార్ అల్లు అర్జున్- త్రివిక్రమ్ నాల్గవసారి చేతులు కలుపుతున్నారు. గతంతో ఈ కాంబినేషన్ లో రిలీజ్ అయిన సన్నాఫ్ సత్యమూరి, అలవైకుంఠపురములో చిత్రాలు మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ద్వయం డబుల్ హ్యాట్రిక్ పై కన్నేసింది. ఈసారి బన్నీ పాన్ ఇండియా ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకుని గురూజీ సినిమా చేస్తున్నట్లు వినిపిస్తుంది. నటసింహ బాలకృష్ణ-బోయపాటి శ్రీను కూడా 4వసారి కలిసి పనిచేస్తున్నారు. అఖండ తాండవం,అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ కాంబోలో ఇప్పటికే సింహ,లెజెండ్ , అఖండ,చిత్రాలు సంచలనం విజయాలు నమోదు చేసాయి. ఈ ద్వయం డబుల్ హ్యాట్రిక్ కోసం గట్టిగానే శ్రమి స్తుంది. అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ - సుకుమార్ రెండవసారి కలిసి పనిచేస్తున్నారు. ఆర్సీ 17 ప్రాజెక్ట్ గా పట్టాలెక్కుతుంది. వచ్చే ఏడాది ఈ ప్రాజెక్ట్ సెట్స్ కి వెళ్తుంది. గతంలో ఇదే కలయికలో తెరకెక్కిన-రంగస్థలం- ఏ స్థాయి విజయాన్ని అందుకుందో తెలిసిందే. నటుడిగా రామ్ చరణ్ ని మరో మెట్టు పైకి ఎక్కించిన చిత్రమిది. దీంతో తాజా సినిమాపై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. పైగా సుకుమార్ ఇప్పుడు పాన్ ఇండియా దర్శకుడు కావడంతో అంచనాలు ఊహకే అందడం లేదు. అలాగే నేచురల్ స్టార్ నాని కూడా శ్రీకాంత్ ఓదెలతో రెండవ సారి సినిమా చేస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్ ఆన్ సెట్స్ లో ఉంది. అంచనాలు భారీగా ఉన్నాయి. గతంలో ఇద్దరు దసరా, సినిమా చేసి పాన్ ఇండియాలో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ సినిమా పాన్ ఇండియాకి పెద్దగా కనెక్ట్ అవ్వలేదు గానీ రీజనల్ గా భారీ విజయం సాధించింది.ఈ సినిమాలన్నీ దాదాపు ఇదే ఏడాది చివరికల్లా రిలీజ అయ్యే అవకాశం ఉందని సమాచారం.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.